# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 29-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:108 | పేజీలు: 4 | వెల: రూ.1/-

### దిల్ రాజు కాదు... రన్నింగ్ రాజు

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, అగ్ర నిర్మాత దిల్ రాజుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనకు దిల్ రాజు అనే పేరు కన్నా 'రన్నింగ్ రాజు' అనే పేరే సరిగ్గా సరిపోతుందని అన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు దిల్ రాజు కొత్తగా 'దిల్ రాజు డ్రీమ్స్' అనే కొత్త వేదిక ప్రారంభిస్తున్న నేపథ్యంలో అనిల్ రావిపూడి స్పందించారు.

### బెంగాల్‌లో మరో అఘాయిత్యం

పశ్చిమ బెంగాల్‌లో మహిళల భద్రతపై మరోమారు ఆందోళన వ్యక్తమవుతోంది. కోల్‌కతాలోని ఆర్జీకర్ వైద్య కళాశాల విద్యార్థినిపై జరిగిన హత్యాచార ఘటన మరువకముందే, తాజాగా ఒక న్యాయ కళాశాల ప్రాంగణంలోనే 24 ఏళ్ల విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన ఘటన కలకలం రేపుతోంది. ఈ ఘటనలో ప్రధాన నిందితుడికి అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రాజకీయ దుమారాన్ని రేకెత్తిస్తున్నాయి.



2

మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావు దేశానికి చేసిన

# సేవలు ఎనలేనివి

- ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

- పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి
- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు
- బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారు
- భూ సంస్కరణలతో సమానత్వానికి కృషి
- ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు



హైదరాబాద్,జూన్28): మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు. భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు.

భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు

# ఇది తొలి అడుగు

అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..



2

- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- భారత మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఇది తొలి అడుగు అని పేర్కొన్న ప్రధాని
- అంతరిక్షం నుంచి చూస్తే భూమిపై సరిహద్దులే కనిపించవన్న శుక్లా

తెలంగాణలో భారీగా

# డీఎస్పీల బదిలీలు..

- 44 మందికి స్థానచలనం
- వివిధ విభాగాలకు అధికారుల స్థానచలనం
- సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనూ మార్పులు
- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ జితేందర్





హైదరాబాద్,జూన్28,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 44 మంది డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) స్థాయి అధికారులను బదిలీ చేస్తూ డీజీపీ జితేందర్ శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీలు చేపట్టారు.బదిలీల్లో భాగంగా పలువురు అధికారులకు కీలక పోస్టింగులు కేటాయించారు. బదిలీ అయిన వారిలో వై. నాగేశ్వరరావును సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) ఏసీపీగా నియమించారు. అదేవిధంగా, ఆకుల చంద్రశేఖర్‌కు మహేశ్వరం ట్రాఫిక్ ఏసీపీగా, సంపత్‌కుమార్‌కు రాచకొండ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.



2

చట్టపరమైన

# చర్యలకు సిద్ధం

- కొన్ని మీడియా సంస్థలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- తనపై, పార్టీపై విషం కక్కుతున్నారని తీవ్ర ఆరోపణలు
- అందరిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టమైన హెచ్చరిక
- వ్యక్తిత్వ హననంతో కుటుంబం, మిత్రులు ఆవేదన చెందుతున్నారని వెల్లడి
- ఈ దాడుల వెనుక ఎవరున్నారో తనకు తెలుసన్న కేటీఆర్
- భౌతిక దాడికి ఆస్కారం లేదన్న కేటీఆర్

ఆటంకాలు అధిగమించి కంచ

# గచ్చిబౌలిని అభివృద్ధి చేస్తాం

- హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి
- కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి యజ్ఞం ఆగదన్న ముఖ్యమంత్రి
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం



2



2

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ

# ధరణి ఆపరేటర్

- రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ భూ భారతి ఆపరేటర్
- ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వడానికి రూ.20 వేలు లంచంగా డిమాండ్

తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు

# రంగం సిద్ధం




2

- బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ చివరి దశకు
- రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకేసారి కొత్త అధ్యక్షులు
- తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు రేపు నోటిఫికేషన్
- ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- జులై 1 నాటికి కొలిక్కి రానున్న అధ్యక్షుల ఎంపిక
- విజయవాడలో షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల అధికారి

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను

# మోసం చేసింది

- జాబ్ క్యాలెండర్ హామీ ఇచ్చి 'దగా క్యాలెండర్' అమలు చేస్తున్నారని విమర్శ
- నిరుద్యోగుల 'ఛలో సచివాలయం'కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టీకరణ
- తమ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేసిన హరీశ్ రావు



2


# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ధరణి ఆపరేటర్

మొదటిపేజీ తరువాయి..

హుజూర్ నగర్,జూన్28,(నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఎసిబి అధికారులు శనివారం దాడులు చేశారు. ఈ దాడుల్లో భూ భారతి ఆపరేటర్ ఒక రైతు నుంచి రూ.12 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన తోట రాంబాబు అనే రైతుకు 12 ఎకరాల వారసత్వంగా వచ్చే గుర్తింపు ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వడానికి కంప్యూటర్, భూ భారతి డేటా ఎంట్రీ ఆపరేటర్ కర్నాటి విజేతారెడ్డి రూ.20 వేలు లంచంగా డిమాండ్ చేశాడు.ఈ ఒప్పందంలో భాగంగా బాధితుడు శనివారం రూ.12 వేలు ఇస్తుండగా నల్లగొండ ఎసిబి డిఎస్పి జగదీశ్ చందర్ ఆధ్వర్యంలో అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కెమికల్ పరీక్షల అనంతరం నగదును స్వాధీనం చేసుకున్నారు. అవినీతికి పాల్పడ్డ డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌లోని నాంపల్లి ఫస్ట్‌క్లాస్ ఎసిబి స్పెషల్ జడ్జి ఎదుట హాజరుపరచనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

# అనపర్తిలో వైసీపీకి బిగ్ షాక్!




**- నల్లమిల్లి నాయకత్వానికి జై కొడుతున్న పలువురు ప్రతిపక్ష నాయకులు**

**- టిడిపి,బిజెపి వైపు స్థానిక నేతలు చూపు..**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూన్ 28..నిజం చెపుతాం న్యూస్..అనపర్తి నియోజకవర్గంలో ప్రస్తుతం రాజకీయాలు ఆసక్తిగా మారాయి.గతంలో అనపర్తి మండలం అంటే ఆర్థికంగా సామాజికవర్గ పరంగా కాంగ్రెస్ కి, అనంతరం వైసీపీకి పట్టున్న మండలంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొనేవారు. గణాంకాలు పరిశీలిస్తే ప్రతి ఎన్నికలోను ఈ మండలం కాంగ్రెస్, అనంతరం వైసీపీకి మెజార్టీని ఇస్తూ వచ్చింది.కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయినట్లు మండలంలో చర్చ జోరుగా జరుగుతుంది. ఇటీవల వైసీపీలో బలమైన నాయకులు అనపర్తి టిడిపి ఇన్చార్జ్, టిడిపి యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సమక్షంలో టిడిపి కండువాలు కప్పుకున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియోజవర్గంలో చేస్తున్న విశేష అభివృద్ధికి పలువురు ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పటికే బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. ఇదే పరంపరలో పలువురు చేరడానికి ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో వైసిపి నాయకులు చురుగ్గా లేకపోవడంతో ఈ పరిస్థితికి దారి తీయటం మరొక అంశంగా మండలంలో చర్చ జరుగుతుంది. బిజెపి ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రాష్ట్రంలోనే కాక, కేంద్ర ప్రభుత్వ పెద్దలతోనూ సత్సబంధాలు కలిగి ఉండి నియోజవర్గ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తూ అభివృద్ధి ప్రదాతగా చక్రం తిప్పుతుండటం మరొక ప్రధాన కారణమని పలువురు బాహాటంగానే పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఒకప్పుడు వైసిపికి కంచుకోటగా ఉన్న అనపర్తి మండలం ప్రస్తుతం నల్లమిల్లి కుటుంబానికి జై కొట్టడంతో నల్లమిల్లి అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపుతుంది. రాబోయే కాలంలో నల్లమిల్లి నాయకత్వం మరింత బలపడే అవకాశాలు ఉన్నట్లు ఈ సందర్భంగా పరిశీలకులు అంచనా వేస్తున్నారు.



# బిజీ లైఫ్‌లోనూ బంధం బలంగా..

యువ సామ్రాట్ నాగ చైతన్య, నటి శోభిత ధూళిపాళ వృత్తిపరంగా ఎంత బిజీగా ఉన్నా తమ వైవాహిక బంధం బలంగా ఉండేందుకు ఒక కచ్చితమైన నియమాన్ని పాటిస్తున్నామని వెల్లడించారు. గతేడాది వివాహ బంధంతో ఈ జంట ఒక్కటైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో ఆనందంగా గడుపుతున్నామని చైతన్య తెలిపారు. తాజాగా ఓ ప్రముఖ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన పర్సనల్ లైఫ్, వృత్తిపరమైన ఆసక్తుల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

# ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారు

హైదరాబాద్,జూన్28 మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు.

భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్న హరీశ రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, కానీ కోదండరాం, ఆకునూరి మురళి, ప్రియాంక గాంధీలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తోందని, హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్‌కు బదులుగా 'దగా క్యాలెండర్'ను అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు.నిరుద్యోగ యువత తలపెట్టిన 'ఛలో సచివాలయం' కార్యక్రమానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు. ఇచ్చిన హామీలను సాధించుకునేందుకు నిరుద్యోగులకు బీఆర్ఎస్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు."ఎన్నికల ముందు ఎన్నో ఆశలు కల్పించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు వస్తాయని యువత ఎంతో నమ్మింది. కానీ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా యువతను మోసం చేశారు. నోటిఫికేషన్లు వద్దంటూ యువతే ధర్నాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేయడం దారుణం" అని ఆయన మండిపడ్డారు. తమ బీఆర్ఎస్ పాలనలో 1.62 లక్షల ఉద్యోగాలు కల్పించామని ఈ సందర్భంగా హరీశ్ గుర్తు చేశారుప్రియాంక గాంధీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందదా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. "ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేంత వరకు వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నిరంతరం వెంటపడి ఆ హామీని నెరవేర్చేలా ఒత్తిడి తెస్తాం" అని ఆయన తేల్చిచెప్పారు. ఈ అంశంపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలలో ప్రభుత్వ జాప్యాన్ని కూడా హరీశ్ రావు తప్పుబట్టారు. "ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేస్తే ఎలాంటి కమిషన్లు రావనే ఉద్దేశంతోనే వాటిని నిలిపివేశారా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని, వారి హక్కుల సాధనలో ముందుంటుందని భరోసా ఇచ్చారు.

# తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నికలకు రంగం సిద్ధం

బీజేపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నూతన అధ్యక్షులను ఎన్నుకునేందుకు పార్టీ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు రాష్ట్రాలకు దాదాపు ఒకే సమయంలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి, జులై 1న నూతన సారథులను ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించాయి.తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం (జూన్ 29) నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (జూన్ 30) అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. అనంతరం జులై 1వ తేదీన ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తారు.ఏపీలోనూ మొదలైన ప్రక్రియఆంధ్రప్రదేశ్‌లోనూ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ వివరాలను పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశంలో వెల్లడించారు. జూన్ 30న నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, అదే రోజు సాయంత్రంలోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. జులై 1వ తేదీ నాటికి పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు.

# మీడియా సంస్థలపై కేటీఆర్ ఫైర్.. చట్టపరమైన చర్యలకు సిద్ధం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొన్ని మీడియా సంస్థలు, జర్నలిస్టుల వ్యవహారశైలిపై తీవ్రంగా మండిపడ్డారు. తనపై, తమ పార్టీ నాయకత్వంపై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన స్పష్టం చేశారు కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పదేపదే ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "జర్నలిస్టుల ముసుగులో కొందరు దుర్మార్గులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు" అని ఆయన అన్నారు. ఇలాంటి వారి అభిప్రాయాలను, ఉనికిని తాను ఏమాత్రం ఖాతరు చేయనని ఆయన తేల్చి చెప్పారు.అయితే, ఈ నిరంతర వ్యక్తిగత దూషణల వల్ల తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, పార్టీ సహచరులు మానసికంగా వేదనకు గురవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కారణంగానే తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకున్నానని ఆయన తెలిపారు. ఇలాంటి రాతలు రాస్తున్న ప్రతి ఒక్కరిపై కేసులు పెడతానని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల వెనుక ఎవరున్నారనే విషయంపై కూడా కేటీఆర్ స్పందించారు. "ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు తెలుసు. వారిని కూడా తగిన విధంగా ఎదుర్కొంటాను" అని ఆయన స్పష్టం చేశారు.ప్రజాస్వామ్యంలో భౌతిక దాడికి ఆస్కారం లేదమహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి ఘటన నేపథ్యంలో కేటీఆర్ స్పందిస్తూ, ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఆస్కారం లేదని అన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి

ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించగా, ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందించి చెరువుకు ఆనుకొని ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి నగర అభివృద్ధికి నిజమైన హీరోగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. శనివారం నాడు పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమిస్తామని, కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా దివంగత నేత పీజేఆర్ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడంలో పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హైటెక్ సిటీ ఏర్పాటుకు పునాది వేసింది కూడా పీజేఆర్ అని అన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేయగా, చంద్రబాబు దానిని మరో స్థాయికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.ప్రపంచ నగరాలతో పోటీహైదరాబాద్ నగరం న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధన కోసం తమ ప్రభుత్వం ఒక యజ్ఞంలా పనిచేస్తోందని, దీనికి ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా వెనుకాడేది లేదని ఆయన అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.భవిష్యత్ ప్రణాళికలు.. కాలుష్య నియంత్రణభవిష్యత్ హైదరాబాద్ కోసం తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో వరదలు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల నుంచి పాఠాలు నేర్చుకొని హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.నగరంలో వరద ముంపునకు నాలాలు, చెరువుల కబ్జాలే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి విమర్శించారు. బతుకమ్మకుంటను కొందరు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తే తమ ప్రభుత్వం దానిని విడిపించిందని గుర్తు చేశారు. కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే 'హైడ్రా' ద్వారా కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.భారత్ ఫ్యూచర్ సిటీ.. నియోజకవర్గాల పునర్విభజనహైదరాబాద్‌పై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2029లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి వంటి పెద్ద నియోజకవర్గాలు నాలుగుగా విడిపోయే అవకాశం ఉందని, దీనివల్ల అందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తుందని సీఎం వివరించారు.

# అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'.. శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!

భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సంభాషణలో భాగంగా శుక్లా 'భారత్ మాతా కీ జై' అని నినదించారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. శుభాంశు శుక్లా ప్రయాణం దేశ ప్రతిష్ఠను మరింత పెంచిందని కొనియాడారు. "మీరు మిషన్ కోసం భౌతికంగా దేశానికి దూరంగా ఉన్నప్పటికీ, 140 కోట్ల మంది భారతీయుల హృదయాలకు చాలా దగ్గరగా ఉన్నారు. మీ ఈ చారిత్రక యాత్ర ఒక నూతన శకానికి నాంది పలుకుతుంది. ఇది మన దేశ మానవసహిత అంతరిక్ష యాత్ర 'గగన్‌యాన్'కు మొదటి అడుగు వంటిది. అంతరిక్షాన్ని అన్వేషించాలనే భారత విద్యార్థుల ఆకాంక్షలకు మీ విజయం మరింత బలాన్నిస్తుంది" అని శుక్లాను ఉద్దేశించి ప్రధాని అన్నారు. ఈ ప్రయాణం వికసిత భారత్ లక్ష్యానికి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రధాని ప్రశంసలకు శుభాంశు శుక్లా వినమ్రంగా స్పందించారు. ఇది తన ఒక్కడి విజయం కాదని, యావత్ భారతదేశం సాధించిన సమష్టి విజయమని అన్నారు. "భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నాకు గర్వకారణంగా ఉంది. ఇక్కడి నుంచి మన దేశాన్ని మొదటిసారి చూసినప్పుడు, మ్యాప్‌లో చూసిన దానికంటే ఎంతో పెద్దదిగా, మహోన్నతంగా కనిపించింది. ఈ భూమి అంతా ఒకే ఇల్లు, మనమంతా ఒకే కుటుంబం అనే భావన కలుగుతోంది. ఇక్కడి నుంచి చూస్తే దేశాల మధ్య సరిహద్దులు, విభజన రేఖలు కనిపించవు, అంతా ఏకత్వమే కనిపిస్తుంది" అని తన అనుభూతిని పంచుకున్నారు.

# దత్తుయిపల్లి పాల సంఘం చైర్మన్ గా గిద్దె సుధాకర్

తుర్కపల్లి, జూన్ 28(నిజం చెపుతాం) : మండలం లోని దత్తాయ పల్లి గ్రామంలో ప్రాథమిక పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం డైరెక్టర్,చైర్మన్ ఎన్నికలు జరగగా ఈ పోటీలో కొడారి రాజు, మామిండ్ల వెంకటరెడ్డి లు డైరెక్టర్ లు గెలుపొందాగా... గిద్దె సుధాకర్ చేర్మన్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గిద్దె సుధాకర్ మాట్లాడుతూ.... తన గెలుపుకు సహకరించిన రైతులకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తూ రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.అనంతరం పాడి రైతులు శాలువాతో ఘనంగా సన్మానించారు .




# కాల్వపల్లి పాల సంఘం చైర్మన్‌గా గుంటి శ్రీశైలం

రాజపేట,జూన్ 28(నిజంచెపుతాం)కాల్వపల్లి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నిక శనివారం నిర్వహించారు. చైర్మన్ గా గుంటి శ్రీశైలం ను 8వ సారి ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.డైరెక్టర్లుగా వట్టిపల్లి వెంకటేశం,ఇంజ మల్లేశం ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి దొడ్డి రాములు



తెలిపారు.సందర్భంగా చైర్మన్ శ్రీశైలం మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం నూతనంగా ఎంపికైన చైర్మన్, డైరెక్టర్లను మాజీ సర్పంచ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ శాలువాతో సత్కరించే శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోగ్యం, పౌష్టికాహారం పై అవగాహన కార్యక్రమం

తుర్కపల్లి ,జూన్ 28(నిజం చెపుతాం) : స్వయం సహాయక సంఘం, గ్రామ సంఘం నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాలు ,ఆరోగ్యం పౌష్టికాహారం పై పూర్తి అవగాహన కార్యక్రమాన్ని తుర్కపల్లి మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 35 గ్రామ సంఘాల్లో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సంఘం పదాధికారులు, అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారిలకు వారి యొక్క విధులు, బాధ్యతలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి పాల్గొని పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్పిలు జిల్లా ఐబి ఏపిఎం మల్లేశం, మండల ఏపీఎం చంచల యాదగిరి, సీసీలు పరుశరాములు, శివకుమార్,




అకౌంటెంట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ షాహిన్, పదాధికారులు, అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆలేరు జూన్ 28 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామం లో శనివారం రోజు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహాయం తో వారం రోజుల క్రితం సాయిగూడెం గ్రామనికి చెందిన ఆలేటి స్వరూప మరణించడం జరిగింది.వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం,ఆర్థిక సహాయం 5000/- రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకాయల శ్రీను,బొడ్డు మల్లేష్,గడిపే యాదేలి,ముద్దేపాక నరేష్,కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు కోసం ఏమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి గుజ్జ గ్రామ యువకుల వినతి

సంస్థాన్ నారాయణపురం,గుజ్జ,జూన్28,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోనిగుజ్జ గ్రామ యువకులు గ్రామ సమస్యలపై మునుగోడు శాసనసభ్యులు కోమిటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కలవడం జరిగింది.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామ యువకులు గుజ్జ నుండి చల్మడ రోడ్డు,గుజ్జ నుండి ఏపూరి రోడ్డు ,గుజ్జ నుండి కోతులారం రోడ్డు,గుజ్జ నుండి లింగ వారి గూడెం రోడ్డు,రోడ్ల నిర్మాణం గురించి వినతి పత్రం ఇచ్చారు.ఈ వినతికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి కచ్చితంగా రోడ్ల నిర్మాణం చేయిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలిజాల



శ్రీను,చిన్నం ప్రశాంత్ కుమార్,బొద్దుల సాంబశివరావు,చిన్నం రాజీవ్,ఏనుగుల బాబు,పోలోజు వెంకటేష్,తదితరులు,పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతన చట్టాన్ని అమలు చేయాలి

మఠంపల్లి మండలం నిజం చెపుతాం న్యూస్ జూన్ 28 సిమెంటు పరిశ్రమలు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కృష్ణ పట్టే ఏరియా సిమెంట్ క్లస్టర్ కమిటీ సభ్యుడు టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోశిపతి సిమెంట్ పరిశ్రమల యజమాని కోరినారు మఠంపల్లి మండలం లోని వివిధ సిమెంట్ పరిశ్రమలు జులై 9న దేశవ్యాప్తంగా సమ్మె ప్రచార భాగములు పరిశ్రమ కార్మికులను కలిసిన సందర్భంగా రోశిపతి మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికుల చేసే పనే మేము చేస్తున్నం వారికి ఇచ్చిన వేతనంలో సగానికి తక్కువే మా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు ఇవ్వటం అన్యాయమని కార్మికులు చెప్పి వాపోతున్నారని అన్నారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిన పరిశ్రమంలో యజమాని అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం కనీస వేతనం నెలకి



26,000 ఇవ్వాలని రిటైర్ బెనిఫిట్స్ తదితర డిమాండ్స్ తో జులై 9వ తేదీన దేశవ్యాప్త జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు భాగంగా కాంట్రాక్టు కార్మికులు పర్మనెంట్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని కోరినారు ఈ కార్యక్రమంలో హనుమాన్ శ్రీను రామకృష్ణ వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు

# టిఎస్ జేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా గుంటి శ్రీనివాస్ నియామకం

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్ జేఏ ) సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు గుంటి శ్రీనివాస్ ను నియమించారు.ఈ మేరకు శనివారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం మధ్యాహ్నం శ్రీనివాస్ కు ఈ బాధ్యతలు జర్నలిజం లో ఎంతో అనుభవం ఉన్న శ్రీనివాస్ పైన నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు.సూర్యాపేట జిల్లా మిత్రులు అందరూ శ్రీనివాస్ కు కాంటాక్ట్ లో ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సూచించారు.ఈ సందర్భంగా గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరికి అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఉమ్మడి జిల్లా కమిటీ,సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అసోసియేషన్ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

**- మండలానికి ఐదు నుండి ఆరు క్లస్టర్ స్కూళ్ల అభివృద్ధి కి ప్రణాళికలు**
**- 285 కోట్ల వ్యయంతో 43 పాఠశాలలు అభివృద్ధి**
**- 20000 మంది విద్యార్థులకు అత్యాధునిక మౌలిక వసతులతో నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రణాళికలు**
**- ముందుగా మండలానికి ఒక పాఠశాల ను పైలెట్ ప్రాజెక్టు గా తీసుకుని అభివృద్ధి**
**- విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు జూన్ 28 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఎన్రోల్మెంట్, ఒక్కో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, మండలాల వారీగా ఉన్న పాఠశాలలు వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, వివిధ పాఠశాలల మధ్య దూరం, ఎక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు ఎన్ని? తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు ఎన్ని? ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గడానికి కారణాలు ఏంటి? అనే ఇత్యాది అంశాల పై నల్గొండ యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మండలాల వారీగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరు, వసతుల పై సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి ఎటువంటి మౌలిక సదుపాయాల ను అభివృద్ధి చేసుకోవాలనే విషయం పై ఈ సమావేశం లో ప్రణాళికలు రూపొందించారు... ప్రణాళిక ప్రకారం ప్రతి మండలంలో ఐదు



నుండి ఆరు పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలుగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. మునుగోడు మండలంలో 5, చండూరు మండలంలో 5, గట్టుప్పల్ మండలంలో 4, నాంపల్లి మండలంలో 6, చౌటుప్పల్ మండలంలో 12, నారాయణపూర్ మండలం లో 7 స్కూళ్లను కలుపుకొని మొత్తం 43 క్లస్టర్ పాఠశాలలను అత్యాధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసుకుంటే 20,000 మంది విద్యార్థిని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించవచ్చని వీటి అభివృద్ధికి గాను 285 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ప్రణాళికలు రూపొందించారు.ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా 330 పాఠశాలల్లో 9, 900 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ 43 క్లస్టర్ పాఠశాలల ను అభివృద్ధి చేసుకున్నట్లయితే 20వేల మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నాణ్యమైన విద్యను అందించవచ్చని పేర్కొన్నారుప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ స్కూళ్ళ ను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డీఈవో బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ, మునుగోడు చండూరు నాంపల్లి గట్టుప్పల్ మర్రిగూడెం నారాయణపురం చౌటుప్పల్ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు...

# వయోజన విద్య'ఉల్లాస్'పై అవగాహనా సదస్సు

**- నిరక్షరాస్యులయిన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయడమే ఉల్లాస్ యొక్క ఉద్దేశము : గోప్య నాయక్ మండల విద్యాధికారి**

డిండి జూన్ 28, నిజంచెపుతాం :డిండి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వి. ఓ. ఎ లకు ఉల్లాస్ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకన్న అధ్యక్షతన నేడు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గోప్యా నాయక్ గారు మాట్లాడుతూ నిరక్షరాస్యులయిన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయడమే ఉల్లాస్ యొక్క ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరు కష్టపడి మండలాన్ని ముందు వరుసలో ఉంచాలని కోరారు.మరియు మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన వయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చింది. దేశంలో ఉన్న ప్రతీ మహిళా అక్షర జ్ఞానం కలిగి ఉ



ండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ పథకాన్ని విద్యాశాఖ, సెర్ప్ ఉమ్మడి బాగస్వామ్యంతో ఈపథకాన్ని కొనసాగించనున్నారని తెలిపారు ఈ సమావేశానికి మండలము లో గల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోఉపాధ్యాయులు, మహిళా సంఘ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# నా గురువుల బోధనలే నన్ను ఈ స్థాయికి చేర్చాయి : ప్రభుత్వ విప్

తుర్కపల్లి, జూన్ 28(నిజం చెపుతాం) : నా గురువుల బోధనలే నన్నీ స్థాయికి చేర్చాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పల్లె స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రము) జక్కుల సుభాషిని రాజయ్య ల ఉద్యోగ విరమణ అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని, ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. 30 సంవత్సరాలు సుదీర్ఘంగా ఉపాధ్యాయ వృత్తిలో ఉండి అనేకమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని అన్నారు. ఉపాధ్యాయులే పిల్లల మార్గదర్శకులని అన్నారు. వారు చెప్పిన మాటలు విని అభివృద్ధి పదములో నడిచి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్ నాయక్, కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీలు చీర శ్రీశైలం, బోరెడ్డి రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు దేవరుప్పల ఐలయ్య




రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, బొత్త రాములు, దొనికెన వెంకటేష్ యాదవ్, వల్లపు రమేష్, సోన్నాయిల రఘు, సింగం వెంకటేశం, బోరెడ్డి హనుమంత రెడ్డి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, పసుల సత్యనారాయణ ,టి పి యు ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, శ్రీశైలం, రాధిక ,దుండిగల్ ఎంఈఓ కృష్ణ, గెజిటెడ్ హెచ్ఎంలు మంజూషారాణి ,బాలమణి, శ్రీనివాస్ ,రవీందర్ నాయక్, సత్యం, సుజాత, వివిధ సంఘాల నాయకులు మంజుల, విష్ణు, బిక్షమయ్య, మహేష్, మధుకర్, హారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో 100 రోజుల అవగాహన సదస్సు కార్యక్రమం

**- డెంగ్యూ మలేరియా నియంత్రణ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న.**
**- మున్సిపల్ మిషనర్ అశోక్ రెడ్డి.**

నేరేడుచర్ల,జూన్ 28 (నిజం చెపుతాం న్యూస్ ): నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 2వ వార్డులో శనివారం మురుగు కాల్వలలో పూడిక తీసి, వీధులను పరిశుభ్రం చేశారు. వార్డులో తడిచెత్త-పొడి చెత్త వేరు చేయు విదానం, ఎరువు తయారీపై, డెంగ్యూ, మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఫ్రైడేని డ్రైడే గా పాటించాలని సూచించారు. అనంతరం మంచినీటి ట్యాంక్ ల నుంచి సరఫరా అయ్యే నీటిని క్లోరిన్ టెస్టులు చేశారు. పట్టణంలోని నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలను ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్




కమీషనర్ అశోక్ రెడ్డి, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతుల.. పలకరింపు..నా ఉద్యోగ.. జీవితం

**- 42 సంవత్సరాలుగా సొసైటీకి సేవలందించిన ఉత్తమ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు.**
**- ఈనెల 30న పదవి విరమణ మహోత్సవ వేడుక**





తుంగతుర్తి జూన్ 28 నిజం చెపుతాంగడిచిన 42 సంవత్సరాలుగా తుంగతుర్తి రైతు సేవా సహకార సొసైటీలో మొదటగా క్లర్కు ఉద్యోగం నుండి, అంచలంచలుగా కార్యదర్శి తో పాటు సీఈఓ గా పదోన్నతి పొంది అంకితభావంతో పనిచేస్తూ తుంగతుర్తి మండలములో ప్రతి రైతు.. సేటు అంటే.. అయ్యా.. అమ్మ అంటూ విధులు నిర్వర్తిస్తూ, 42 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవను సొసైటీ అభివృద్ధిలో పాలుపంచుకుంటూ, మచ్చలేని ఉద్యోగుడిగా జిల్లాస్థాయిలో జాతీయస్థాయిలో గణతంత్ర వేడుక దినోత్సవంలో ఉత్తమ సీఈవో అవార్డును పొంది, ప్రతి సంవత్సరం తనకు తోచిన విధంగా రైతులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టి ఎంతోమంది రైతుల దీవెనలు పొంది, ఈనెల 30 ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లోని రైతు సేవా సహకార సొసైటీలో1984 నుంచి2025 వరకు సుమారు 42 సంవత్సరాలు సుదీర్ఘమైన, అమూల్యమైన సేవలను అందించిన ఉత్తమ సీఈఓ వెంకటేశ్వర్లు ఒక ప్రక్క రైతులతో మరొక ప్రక్క చైర్మన్ తో ఎటువంటి ఇబ్బందులు లేకుండా, రుణాల మంజూరు లోనూ, రుణమాఫీలోనూ, రుణాల రికవరీ లోను క్రియాశీలక పాత్ర పోషించిన వ్యక్తిగా చెప్పవచ్చు. ఏది ఏమైనా విధి వైపరీత్యంలో అనారోగ్యముతో ఆయన సతీమణి, ఆయనను విడిచి వెళ్లినప్పటికీ, మానసికంగా బాధపడి, రైతుల శ్రేయస్సు నా లక్ష్యం... రైతుల పలకరింపు నా జీవితం.. అన్న వ్యక్తిగా సొసైటీలో విధినిర్వలు నిర్వహించి ఈనెల 30న (సోమవారం) పదవి విరమణ పొందుతున్న ఉత్తమ సీఈఓ వెంకటేశ్వర్లకు.. మండలంలోని రాజకీయ నాయకులు, రైతులు, మేధావులు, ఆర్యవైశ్య బంధుమిత్రులు, అతడు ప్రేమగా నిర్వహించే పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని.. ఉత్తమ సీఈఓ వెంకటేశ్వర కు .. అభినందనలు... తెలుపుదామా మరి.

# విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికి బీరువా ఆఫీస్ టేబుల్ బహుకరణ



హుజూర్ నగర్ జూన్ 28 నిజం చెపుతాం న్యూస్ మట్టపల్లి క్షేత్రంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రంలో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి యాతవాకిళ్ళగ్రామానికి చెందిన కీర్తిశేషులు ఇనుగుర్తి కమలమ్మ జ్ఞాపకార్థం వారి భర్త ఇనుగుర్తి గురవయ్య ఆఫీసుకి అవసరమైనటువంటి బీరువా ఆఫీస్ టేబుల్ కుర్చీలు విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికిబహుకరించడం జరిగింది అనంతరం జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మట్టపల్లిలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రాన్ని గత 35సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని దాతల సహకారంతో ముందుకు పోతున్నామని శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామిదర్శనానికి వచ్చే భక్తులకు వసతి కార్యక్రమాలు అన్న ప్రసాదం అందిస్తున్నామని ఎంతమంది భక్తులు వచ్చిన ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు ఇలాంటి దాతలు ఇంకా ముందుకు రావాలని వారు కోరారుఈ కార్యక్రమంలో నిత్యానదాన సత్రంఅధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య ప్రధాన కార్యదర్శి తునికి పార్టీ జగన్నాథ చారి కోశాధికారి కొండ త్రయంబకాచారిఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి ములుగు విష్ణుమూర్తి పర్వతం వెంకటేశ్వర్లు చారిసహాయ కార్యదర్శులు నెమలికొండ శ్రీనివాసాచారి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్ చారి వర్గ సభ్యులు ఆత్మకూరి నాసరయ్య చారి బాణాల చేపూరి వీర బ్రహ్మచారి కాతోజు ముత్యాచారి గుండు పరిపూర్ణాచారి మల్లెల నరసరాచారి డికొండ లక్ష్మణాచారి ఇనుగుర్తి గురవయ్య చేపూరి వంశీకృష్ణ పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు

# పేదరాలి పై ఔదార్యం చూపిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్

**- రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేత**



పాలక వీడు జూన్ 28 నిజం చెపుతాం న్యూస్ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి నిస్వార్థంగా సహాయ సహకారాలు అందించే పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ శనివారం పక్షవాతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలిపై ఔదార్యం చూపారు. మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన భీమన మంగమ్మ (35) చిన్న వయసులోనే పక్షవాతం వ్యాధికి గురైంది. సొంత భూమి ఇల్లు లేని మంగమ్మ కూలీ పని కి కూడా వెళ్లలేక ఉపాధి కోల్పోయింది. జీవనం దుర్భరం కావడంతో విషయం తెలుసుకున్న జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ మంగమ్మ ను కలిసి ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సొంత ఇల్లు మంజూరీ చేయిస్తానని హామీ ఇచ్చారు.తక్షణ సహాయం క్రింద రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంపసాటి గంగయ్య, మాజీ సర్పంచ్ ఒంటెద్దు వల్లభరెడ్డి, సజ్జాపురం,శూన్య పాడు మాజీ ఎంపీటీసీలు ఒంటెద్దు వల్లభరెడ్డి,నీమా నాయక్, నాయకులు యరెడ్ల సైదిరెడ్డి, గుర్రం సైదులు యరెడ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పట్టణంలోని దుకాణాలను కొలతలు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది...

**- దుకాణాలకు ట్రైడ్ లైసెన్స్ తప్పని సరి.**
**- మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి.**




నేరేడుచర్ల, జూన్ 28 నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీలో వ్యాపారం చేసుకునే దుకాణ నిర్వహకులు తప్పని సరిగా ట్రైడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ యడవల్లి –అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పలు దుకాణాలను మున్సిపల్ సిబ్బంది పొడవు, వెడల్పు కొలతలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైడ్ లైసెన్స్ లేకుండా దుకాణాలను నిర్వహిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ సిబ్బంది ప్రతి దుకాణంను కొలతలు వేసిన అనంతరం ఆన్లైన్లో నమోదు చేసి ట్రైడ్ లైసెన్స్ ఇస్తామని తెలిపారు. ట్రైడ్ లైసెన్స్ కోసం ఆధార్ కార్డు, దుకాణం ఫొటో, ఇంటిపన్ను రషీదు తీసుకోని వచ్చి మున్సిపాలిటీలో సంప్రదించాలని, అనంతరం వాటిని పరిశీలించి ట్రైడ్లైసెన్స్ మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**- సీ.యం.ఆర్.ఎఫ్. చెక్కులు పంపిణీ చేసిన**
**- కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





పాలేరు, జూన్ 28 ( నిజం చెపుతాం న్యూస్ )వివిధ చికిత్సల అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి (సి.యం.ఆర్.ఎఫ్.)కి దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను ఆయా లబ్ధిదారులకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు కూసుమంచి మండల నాయకులు.పాలేరు శాసన సభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన 79 చెక్కులకు గాను రూ.25,00000/–(లక్షలు) శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, “అత్యవసర ఆరోగ్య సమస్యలున్న వారికి అపన్న హస్తంగా సి.యం.ఆర్.ఎఫ్ నిధి ఉపయోగ పడుతుంది. సీఎంఆర్ఎఫ్ బాధితులకు భరోసా కలిగిస్తున్నది అని అన్నారు”. తమకు సి.యం. ఆర్.ఎఫ్. నిధులు రావడానికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఏర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్ట్ లు బొంగ నాయక్, మొక్క ఉపేందర్, జీళ్ళచేరువు గుడి చైర్మన్ సత్యనారాయణ, నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మాదాసు ఉపేందర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ వడిత్య సేట్రం, మాజీ ఎంపిపి జూకురి గోపాలరావు, నాయకులు కేశవరెడ్డి, సుధాకర్ రెడ్డి, బజ్జూరి వెంకట్రెడ్డి, చాట్ల పరుశురాం, కంచర్ల జీవన్ రెడ్డి, బిష్మ చారి, వీరభద్రం, చిలకబత్తిని రామారావు, రామిరెడ్డి, పేంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, ఇంటూరి పుల్లయ్య, చందర్, అర్వపల్లి మల్లికార్జున్, పిట్ట సత్యనారాయణ రెడ్డి, మీరా సాహెబ్, మరియు యూత్ విభాగం బెల్లంకొండ శరత్ గౌడ్, కొండ మహిపాల్, మొహమ్మద్ రఫీ, వడిత్య కుమార్ నాయక్, వడిత్య సైదా నాయక్, ప్రజలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. తదుపరి లబ్దిదారులు మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# తాసిల్దార్ సైదులు ఎదుట 15 మంది వ్యక్తులు బైండ్ వర్

**- వైన్ షాప్ వద్ద ఘర్షణకు కారణమైన 15 మందిని కేసు నిమిత్తంబైండ్ వర్ చేసిన పోలీసులు.**



నేరేడుచర్ల, జూన్ 28 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురం రోడ్డులో గల వైన్స్ షాప్ వద్ద ఇటీవల జరిగిన ఘర్షణలో పాల్గొన్న 15మందిని శనివారం నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు ఎదుట ఎస్ఐ రవిందర్ ఆదేశాల మేరకు పోలీసులు బైండవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మరో సంవత్సరం వరకు ఎటువంటి గొడవల్లో పాల్గొన్న, ఏదైన ఘర్షణలు సృష్టించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఒక్కొకరికి రూ. 3 లక్షల జరిమాన విధిస్తామని హెచ్చరించారు. వారి వెంట ఏ.ఎస్ఐ. చారీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కాపాడటమే పోలీసు లక్ష్యం.. సీఆర్పిఎఫ్.







**- కమాండెంట్ రాజీవ్ కుమార్**

చర్ల జూన 28 (నిజం చెపుతాం) ప్రజలను వ్యాధుల బారి నుండి కాపాడేందుకే సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ ఆధ్వర్యంలో పీహెచ్సీ పామేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెూసూరు బాసగూడ పిఎసిసి బీజాపూర్ ఎఫ్ఓబి కోరగుట్ట ప్రాంతాల్లో సివిక్ యాక్షన్ వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగిందని సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్ అన్నారు ఈ వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు వృద్ధులకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేసేందుకు జిల్లా ఆరోగ్య కేంద్రానికి తరలించనున్నట్లు తెలిపారు ఈ వైద్య శిబిరాలు దామర కాంచాల గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు ఈ శిబిరం యొక్క ముఖ్య ఉద్దేశం నవజాత శిశువులకు టీకాలు పోలియో బాధితులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారా ఈ కార్యక్రమంలో 151 బెటాలియన్ సెకండ్ కమాండెంట్ ఎస్ హెచ్ నితీష్ సిండే. మెడికల్ అధికారులు నిరంజన్ పాండే. యూనిట్ మెడికల్ అధికారులు పీబి. వెంకట్ నవీన్. పామేడ్ అసిస్టెంట్ కమాండెంట్. ఎస్ హెచ్. శుభమ్ కుమార్. మహెూరియా. సిఆర్పిఎఫ్ 151 బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీటీసీ బరిలో గురజాల గోపి..?

**- సేవే ఆయుధంగా ప్రజల ఆశీస్సులతో ముందుకు**
**- సేవాకార్యక్రమాల్లో ముందంజ..**
**- మాజీ కేంద్ర మంత్రి అండదండలు**
**- నిస్వార్థ సేవకుడిగా ప్రజల్లో గుర్తింపు..**
**- ముప్పై ఏండ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం .. ప్రజల పక్షాన పోరాటం.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు జూన్ 28 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఇప్పుడు ఓ కొత్త మార్పుకు సిద్ధమవుతోంది. ప్రజల నమ్మకాన్ని పునాది చేసుకుని, సేవను శ్వాసగా మలుచుకున్న గురజాల గోపి జడ్పీటీసీ ఎన్నికల బరిలో అడుగు పెడుతున్నారని సమాచారం. ముప్పై సంవత్సరాల రాజకీయ అనుభవంతో, ప్రజల నడుమ నిస్వార్థంగా సాగించిన సేవా ప్రస్థానమే గోపికి విశేష బలం అని చెప్పొచ్చు..గురజాల గోపి ఎన్నడూ పదవుల కోసం పరితపించిన వ్యక్తి కాదు. సేవకే ప్రాణం ఇచ్చిన వ్యక్తి. మండలంలోని అనేక గ్రామాల్లో గుడులు నిర్మించి భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి అజేయ గౌరవం చేకూర్చారు. పేదలకు ఆర్థిక సహాయం చేసి, వేలాది కుటుంబాల్లో చిరునవ్వులు పుట్టించారు. అసాధ్యమైన అనారోగ్యాలతో బాధపడుతున్న ఎందరో పేదలకు శస్త్రచికిత్సలు చేయించి, వారి జీవితాల్లో మళ్లీ వెలుగు నింపారు.అతని ఇంటి తలుపు ఎప్పుడూ ఓపెన్.. ఎవరికైనా సమస్యుంటే– అదే రోజు పరిష్కారం. ప్రజల అవసరాలే అతని దిశ. బాధితుల కన్నీళ్లు తుడిచే ప్రతి క్షణం అతనికి ఒక విజయగాథ.”ప్రజల ప్రేమకు మించిన పదవి లేదు. నాపై నమ్మకం పెట్టుకున్న వారి కోసం నేనింకా బలంగా పోరాటం చేస్తాను.”భవిష్యత్తుపై నమ్మకానికి చిహ్నంగురజాల గోపికి ఇప్పటికే మాజీ కేంద్ర మంత్రుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. అది కేవలం రాజకీయ బలం కాదు, ఆయన నిజమైన సేవకు ఇచ్చిన గౌరవం. ఇది గోపి విజయాన్ని మరింత సులభతరం చేస్తోంది. కానీ గోపి మాత్రం ఇదంతా ప్రజల అనుగ్రహంగా భావిస్తున్నారు. ప్రజలే బలమై ముందుకు నడిపిస్తున్న సేవామూర్తిజడ్పీటీసీ స్థానానికి పోటీ చేస్తున్నారనే వార్త వినపడుతుంది .

# హైదరాబాద్‌లో వాహనదారులకు గుడ్ న్యూస్..

హైదరాబాద్ నగరంలోని ఐటీ కారిడార్‌లో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలకు ఉపశమనం కలిగిస్తూ మరో ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. కొండాపూర్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ కొత్త ఫ్లైఓవర్ నిర్మాణంతో హైదరాబాద్‌లో అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటైన గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మొత్తం 1.2 కిలోమీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో ఆరు వరుసలుగా ఈ ఫ్లైఓవర్‌ను ఆధునిక ప్రమాణాలతో నిర్మించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రభుత్వ భూముల ఆక్రమణ పై... రెవిన్యూ అధికారులకు పట్టదా..





**- ఆక్రమించి అమ్ముకుంటున్న వారిపై చర్యలు ఏవి..**
**-117 సర్వేనెంబర్ భూమి రెవెన్యూ అధికారులు స్వాధీన పరచుకోవాలి..**
**- ఆక్రమణ భూముల్లో ఉన్న రేకుల షెడ్లను పెన్సింగ్ ను తొలగించాలి..**
**- సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం..**

చర్ల జూన్ 28 (నిజం చెపుతాం) ప్రభుత్వ భూముల ఆక్రమణపై రెవెన్యూ అధికారులకు పట్టదా.. ఆక్రమణ భూములను ఒకపక్క అమ్ముకుంటుంటే రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర నాయకులు కల్లూరు వెంకటేశ్వర్లు ప్రశ్నించారు ఈ సందర్భంగా శనివారం తహసిల్దార్ ఎం శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున ఆక్రమణకు గురవుతున్న రెవెన్యూ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఆరోపించారు సర్వేనెంబర్ 117 లో మూడు ఎకరాల భూమిని కొందరు కొన్ని పార్టీల అండతో ఆక్రమించి ఆ భూముల్లో రేకుల షెడ్లు ఫెన్సింగ్ నిర్మించారని అంతేకాకుండా భూములను అమ్మకాలకు పెడుతున్నారని మండిపడ్డారు ఎక్కడో ఉన్న భూముల పట్టాలను ఆక్రమించిన భూముల పట్టాలుగా చూపెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు ప్రజలకు పార్టీ అండగా ఉండటం బాధాకరమన్నారు రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణ భూముల్లో ఉన్న రేకుల షెడ్ల నిర్మాణాలను ఫెన్సింగ్ లను తొలగించాలని భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేనియెడల సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు... -స్పందించిన తహసిల్దార్ ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజుల్లో ఆక్రమణ భూములను స్వాధీనం పరుచుకుంటామని ఇకపై ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అడ్డగర్ల తాతాజీ కోటి ముత్యాలరావు. తల్లా లక్ష్మీనారాయణ. కల్లూరి సీతారాములు ఉప్పులూరి వెంకట నరసమ్మ బీఎస్పీ నాయకులు కొండా చరణ్ గోకికార్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు శ్యామల ప్రవీణ్ చెన్నం మ్మోహన్. కొండా కౌశిక్ గుఁర్రాల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు

# సౌమ్య మిశ్రాను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 28 (నిజం చెబుతాం)చర్లపల్లి డివిజన్ లో కొన్ని సంవత్సరాల నుండి రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ, కృష్ణ నగర్, ఎం ఆర్ ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో హోం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్త ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రా కు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,రెడ్డి



కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి, జీవన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెలుమ రెడ్డి అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కాలనీలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం నిర్మాణమునకు భూమి పూజ

**- ముఖ్యఅతిథిగా ఫిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 28 (నిజం చెపుతాం) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ ధరణి కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం బోనాల పండుగ లోపు నిర్మించాలన్న సంకల్పం తో శ్రీ శ్రీ పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి హాజరయ్యారు. భక్తి శ్రద్ధలతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ధరణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంచాల ప్రకాష్ అధ్యక్షుడు,తండా శ్రీనివాస్ గౌడ్ జనరల్ సెక్రెటరీ,చెన్నారెడ్డి



ట్రెజరర్,ఉపేందర్ గౌడ్,దిలీప్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,కృష్ణారెడ్డి,నిఖిల్ క ు వ ా ర ్ , చ ం ద ్ ర శ ే ఖ ర ్ , శ ే ఖ ర ్ గౌడ్,వేణు,శ్యాంసుందర్,మల్లికార్జున్,వెంకటేష్,రఘువీరారెడ్డి,శ్రవణ్,విష్ణు,నరసింహారెడ్డి,రవి,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి లో ఇంకుడు గుంతల శంకుస్థాపన

గరిడేపల్లి జూన్ 28 (నిజం చెపుతాం) శనివారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో ఎస్ ఎస్ జి 2025 లో భాగంగా ఇంకుడు గుంతలు మరియు కమ్యూనిటీ సోక్ పిట్స్ బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ లకు మండల పరిషత్ కార్యాలయ అభివృద్ధి అధికారి ఆర్ సరోజ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు అభివృద్ధి చెంది బోర్లలో నీరు సమృద్ధిగా ఉంటుందని ఎంపీడీవో సరోజ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఇబ్రహీం, ఏపీఓ సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి, గ్రామ పెద్దలు బండ నర్సిరెడ్డి, గట్టి కొప్పుల కృష్ణారెడ్డి, గ్రామ పురోహితులు కృష్ణాశాస్త్రి, చిరంజీవి, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, శ్రీను, పంచాయతీ కార్యదర్శులు



నాగేశ్వరరావు, సైదా, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, బిల్ కలెక్టర్ వెంకన్న ,నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బందులు మరియు ఈ జి ఎస్ సిబ్బందులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ పేరు ఉండగా, ఇందిరమ్మ పేరు దండగ,కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూన్ 28 (నిజం చెపుతాం) అన్నపూర్ణ క్యాంటీన్ (5 రూపాయల భోజన పథకం )పేరును కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా క్యాంటీన్ పేరుగా మారుస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ ట్యాంక్ బండ్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ధర్నా కార్యక్రమం లో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. అన్నపూర్ణ క్యాంటీన్ పేరుని మార్పులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే హైదరాబాద్ నగర ప్రజలు వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి కోకొండ



జగన్, సోషల్ మీడియా నాయకులు బింగి శ్రీనివాస్ , శ్యామ్, బంటి గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

గరిడేపల్లి జూన్ 28 (నిజం చెపుతాం) శనివారం రోజు గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టడీ చైర్స్ మరియు స్వెటర్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాతల సహకారంతో పాఠశాలలో అభివృద్ధి చెందుతాయని విద్యార్థులు కూడా ఉన్నత స్థితికి రావడానికి దోహద పడతాయని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 88 వేల రూపాయల విలువచేసే 45 స్టడీ చైర్స్ అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు 18 వేల విలువ చేసే స్వెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు అందజేసిన వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాతలను అభినందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు కందుల ప్రపూర్ణ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపయోగపడేటువంటి మెటీరియల్స్ ను



అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే.హైమావతి, జి. దీప్తి , కిషోర్, సౌజన్య దాత కందుల వీరనారాయణ రెడ్డి, కస్తూరి, ఉపాధ్యాయులు టి. రవీందర్ రెడ్డి, వై బుచ్చిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు

# లా కళాశాల విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 28 ( నిజం చెపుతాం)లా మొదటి సంవత్సరం చదువుతున్న లా కళాశాల విద్యార్థినిపై గ్యాంగ్ రేప్ కు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలనీ (పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్కతాలో " లా మొదటి సంవత్సరం చదువుతున్న ,లా కళాశాల విద్యార్థిపై జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా ,నారాయణపేట జిల్లా కేంద్రంలో సత్యనారాయణ చౌరస్తాలో ( పి.డి.ఎస్.యు) నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో( పి.డి.ఎస్.యు) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ ,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ ,శివరంజని ,అనూష ,హేమలత ,రాధిక ,అనురాధ ,అరుణ ,పూజ , నవీన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 28(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శనివారం రోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా శనివారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలోనీ ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేదవాడి కళ్ళల్లో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని వారు అన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎమ్మెల్యే అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు ప్రతీ కార్యకర్త నాయకుడు ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల విఠల్ రెడ్డి పంచగామ గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# బుగ్గారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

జగిత్యాల, జూన్ 28 (నిజం చెపుతాం ). జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను మరియు కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ .శనివారం రోజున జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని పోచమ్మ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను మరియు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగిందిఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుగ్గారం మండలం కేంద్రంలో పోచమ్మ ఫంక్షన్ హాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ తో పాటు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని వివరించారు. అత్యంత పేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా



ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కళ్యాణ లక్ష్మి 17 చెక్కులు 1 7 లక్ష ఒకవైతొమ్మిది వందల తొంబై ఏడూ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ హౌసింగ్ పీడీ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

# అమ్మకాల్లో దూసుకుపోతున్న స్కొడా చిన్న కారు

భారత ఆటోమొబైల్ మార్కెట్లో అత్యంత పోటీ ఉండే కాంపాక్ట్ ఎస్యూవీ సెగ్మెంట్లో స్కోడా ఆటో ఇండియా తనదైన ముద్ర వేస్తోంది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం, 2021 జూన్ 28న మార్కెట్లోకి అడుగుపెట్టిన స్కోడా కుషాక్, నేటికీ విజయవంతంగా దూసుకెళ్తోంది. ఈ నాలుగేళ్ల కాలంలో కంపెనీ ఏకంగా 89,000 కుషాక్ యూనిట్లను విక్రయించి కీలక మైలురాయిని చేరుకుంది.

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 28 ( నిజం చెపుతాం) జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ను గౌరవహాారాయణపేట జిల్లా కలెక్టర్హాాసిక్తాహాటా్నయక్ అడిషనల్హాకలెక్టర్హాసంచిత్ గంగ్వార్హామరియు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజ్ కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ పోటీనిహరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.పోటీ ఐదు విభాగాలలో..1. 1వ తరగతి నుండి 5వ తరగతి,

2. 6వ తరగతి నుండి 8వ తరగతి
3. 9వ తరగతి నుండి 12వ తరగతి
4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు
5. ఇతరులు / సాధారణ పౌరులు

పోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. ఈకో మిత్రహా%ష్ట్రిజూం://వఎశీఎ్ఱటీఖఎ.ఖజూజూ/అంజూఎ/ %అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.

హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు

ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోహాాహాజిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్హావి ఎం ఓహావిద్యాసాగర్హాసీఎంఓహారాజేందర్ కుమార్ మధ్యాహ్న భోజనం ఇన్చార్జ్ అధికారి యాదవ్ శెట్టిహాావిస్ ఓ నాగార్జున రెడ్డి సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్హా నర్మదాహా మరియు మండల విద్యాధికారులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యక్తి మృతి - కేసు నమోదు...



**- సర్కిల్ ఇన్ స్పెక్టర్ వేణుగోపాల్ రావు..**

మాడ్గుల జూన్ 28 (నిజం చెపుతాం):ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మాడ్గుల పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది.మాడ్గుల సీఐ వేణుగోపాల్ రావు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన కడారి అంజన్ కుమార్ యాదవ్ (36),వృతి వ్యవసాయం భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం కొల్కులపల్లి గ్రామానికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు శనివారం ఉదయం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో అదే గ్రామానికి చెందిన మృతుని బంధువు ఒకరు కొలుకులపల్లి గ్రామ శివారులో ఉన్న గుట్టపై రేల చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయాడని కుటుంబ సభ్యులకు తెలపడంతో మృతుని తల్లి అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

# నిర్ధవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

**- ఆర్టీసీ డిపో సీఐ గారికి వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**



కేశంపేట జూన్ 28 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు,ప్రయాణికులు నిర్ధవెల్లి,శ్యామ్ రావు తండా నుంచి కాలినడకన లేమామిడి వచ్చి బస్సులకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది.అలాగే షాద్ నగర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రతిరోజు ఉదయం సాయంత్రం కాలినడకన వెళుతున్నమని విద్యార్థులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే వర్షాకాలం కావడంతో ఈ కష్టాలు మరింత ఎక్కువయ్యే పరిస్థితి నెలకొంది.శనివారం నిర్ధవెల్లి గ్రామ నాయకులు షాద్ నగర్ డిపో మేనేజర్ ను కలిసి తమ సమస్యను విన్నవించి అనంతరం సీఐ సుధాకర్ కి కలిసి వినతిపత్రం అందజేశారు.నిర్ధవెల్లి నుండి ఉదయం వేళలో 8-00 ని:లకు సాయంత్రం వేళల లో షాద్ నగర్ నుంచి 4-00గంలకు బస్సు సౌకర్యం కలిపించాలని డిపో సీఐను కోరడం జరిగింది. త్వరగా సమస్యను పరిష్కరించాలని లేని యెడల విద్యార్థులందరు షాద్ నగర్ బస్ డిపో ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో మార్కెట్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు అవ్వారి ఉమాపతి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండి.ఆమేర్ , నాగరాజు , శ్రీశైలం, ఖాజాపాషా, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు తెల్చాకే ఎన్నికలకు వెళ్ళాలి

**- బిసిలను మోసం చేస్తే సహించేది లేదు.**

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 28 ( నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికలలో కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లు తెల్చుకనే ఎన్నికలకు వెళ్లాలని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.కోర్టు తీర్పును సాకుగా చూపి 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయ కుండా బిసిలను మోసం చేస్తు న్నదని అన్నారు.వాస్తవానికి రాష్ట్రాలకు ప్రత్యేక హక్కుల ను రాజ్యాంగం కల్పించిందనీ ఆర్టికల్ 15(4), ఆర్టికల్ 16 (4)ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు లేదా, ఇతర సామా జిక వర్గాలకు తగిన ప్రాతిని ధ్యం లేదని భావిస్తే వారికి సరైన ఆధారాలను గుర్తిస్తే ( జనాభా లెక్కలు ఇతర శాస్త్రీయమైన ఆధారాలు) రిజర్వేషన్లు కల్పించవ చ్చునని అన్నారు.రాష్ట్రంలో కుల గణన ద్వారా ఇప్పుడు సరైన ఆధారాలు జనాభా లెక్కలు శాస్త్రీయంగా తేలాయి కాబట్టి నిశ్చితంగా రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు అమలుపరచవచ్చన్నారు.అలాగే ఆర్టికల్ 242 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు రిజర్వేషన్ల విష యంలో రాష్ట్రాలకు సంపూర్ణ అధికారాలు ఉన్నా యన్నారు. 73వ రాజ్యాంగ సవరణ చట్టం (1992 ) ఆర్టిక ల్ 243 (ఓ) ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల వ్యవహారం కోసం నియోజకవర్గాల ఏర్పా టు నియోజకవర్గాల రిజర్వేష న్లు వాటికి సంబంధించిన వివా దాలను న్యాయస్థానా లలో సవాలు చేయకూడదు అనే నిబంధన చేర్చారనీ తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే రాష్ట్రంలో తక్షణ మే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అది ఇష్టం లేకనే కుంటి సాకులు చెబు తూ బాల్ ను ఢిల్లీ మీదికి నెట్టి డ్రామాలాడుతుందన్నారు.కేవలం బిజెపిని బదనాం చేయా లని రిజర్వేషన్లు అమలు చేసేందుకు వీలున్నా అమలు చేయకుండా బిసిలను మోసం చేస్తున్నదని విమర్శిం చారు.42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు వెళితే బిసిలు కాంగ్రెస్ కు తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.

# పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.**

**- 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే తక్షణమే స్పదించి బాధితులకు అండగా ఉండాలి.**

**- అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ.**




అశ్వాపురం,జూన్ 28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం

వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.శనివారం అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీకి మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని,ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.పోలీస్ స్టేషన్లో అధికారుల,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

# వృక్షశాస్త్రంలో కణజాల వర్ధనం అంశంపై గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన సట్ల రవి:



శేర్లింగంపల్లి జూన్ 28 శనివారం ( నిజం చెపుతా%శీ% న్యూస్ )తమిళనాడులోని హొసూరు పట్టణములో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా , లోకేశ్వరం మండలం, బిలోలి గ్రామ వాసి "సట్ల రవి " వృక్షశాస్త్రంలో కణజాల వర్ధనం అను అంశంపై గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె. హరిదాస్,110 సార్లు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు సాధించిన కరాటే మాస్టర్ డాక్టర్ కరాటే ఏపీ శ్రీనాథ్,కర్ణాటక ప్రభుత్వ మాజీ మంత్రి మరియు సంఘ సేవకులు %ూవీ%. హిందాస్గేరి,రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ లయన్ %ూ.దీ%. చెబ్బి, అపోలో హాస్పిటల్ అండ్ కిమ్స్ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పూనమ్ మౌర్య, కిమ్స్ హాస్పిటల్ సీనియర్ లేబరేటరీ టెక్నికల్ ఆఫీసర్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీ ఆఫీసర్ డాక్టర్ సి ఎల్ శివమూర్తి మరియు యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సట్ల రవి మాట్లాడుతూ, తాను ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివి,నిర్మల్ జిల్లాలో వివేకనంద డిగ్రీ కళాశాల కుబీర్ ప్రిన్సిపల్గా విధులు నిర్వహిస్తూ, ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగిందన్నారు. తాను చేస్తున్న కృషికి ""ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ""" వారు గుర్తించి ఎంతో ఉన్నతమైన, గౌరవప్రదమైన డాక్టరేట్ ను అందించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఇంతటి గొప్ప అవార్డు రావడానికి సహకరించిన, యూనివర్సిటీ అధికారులకు, మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# డిల్లీకి తక్షణమే అఖిల పక్షానికి తీసుకెళ్లాలి, లేకుంటే రాష్ట్ర బంద్ కు పిలుపు

**- తెలంగాణ బీసీ ఉద్యమ నేత సుంకేట పోశెట్టి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28 (నిజం చెపుతాం)స్తానిక ఎన్నికలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లఅమలు కోసం తక్షణమే అఖిల పక్ష నికి డిల్లీకి తీసుకెళ్లాలని, లేని ఎడల బీసీ ఐక్య సంఘాల ఆద్వర్యంలో రాష్ట్ర బంధు కార్య క్రమానికి అవకాశం ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిజాయతీ చిత్త శుద్ధితొ బీసీల పట్ల పని చేయాలని, అదె కోణం లొ అన్ని రాజకీయపార్టీలు బీసీల కోసం అంకిత భావంతో కలిసి రావాలని, తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పో శెట్టి నేడు భైంసా పట్టణం లోని తన నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు. నాంకే వాస్తే బీసీ రిజర్వేషన్స్ లకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పదే పదేఅబద్ధపు మోసపూరిత వాగ్దానాలకు స్వస్తి పలికి తక్షణమే డిల్లీకి అఖిల పక్షానికి తీసుకెళ్లాలి, అదె కోణం లొ కేంద్ర ప్రభుత్వం కూడా ఇబీసీ బిల్లు ఆమోదించి 9. వ. సెడ్యూల్ లొ చేర్చి జిఓ. ను తక్షణమే ఎలాంటి కోర్టు సాకులు చూపకుండా అమలు చేయాలని పోశెట్టి అన్నారు. బీసీ బిల్లు విషయంలో రానున్న పార్లమెంట్ సమావేశం లొ కేంద్ర ప్రభుత్వం నిజాయితీ చిత్రశుద్ధి తొ వ్యవహరించాలని, రాష్ట్రం లొ ఒక తీరు కేంద్రం లొ ఒక తీరు గా ఉంటె మాత్రం రాష్ట్రం లోని బీసీలు ఏపార్టీకైన స్తానిక ఎన్నికలల్లో ఓడించి తీరుతామని, జోబీసీ క బాత్ కరెగఓహి తెలంగాణ క రాజ్ కరిగ, అనే నినాదం తొ బీసీలు అంత కల్సి ముందుకు రావాలని యావత్ తెలంగాణ బీసీ జాతి ప్రజలను సుంకేటా పోశెట్టి కోరారు.

# రేగులగండి గుత్తికోయ గుంపు లో పోలీసుల కార్టన్ సెర్చ్

**- శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకే కార్టన్ సెర్చ్ - సీఐ నాగబాబు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు,జూన్ 28 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రేగులగండి గుత్తికోయల గుంపు లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, డిఎస్పీ రవీందర్ రెడ్డి సూచనలతో కార్టన్ సెర్చ్ నిర్వహించామని సిఐ నాగబాబు తెలిపారు.సిబ్బందితో కలిసి గ్రామంలో ఇళ్లను తనిఖీ చేసి అనుమానితులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ప్రజలు ఎవ్వరు కూడ సంఘ విద్రోహశక్తులకు, మావోయిస్టులకు ఎటువంటి నిత్యవసర వస్తువులు కానీ ,ఎటువంటి సహాయం చేయొద్దని హెచ్చరించారు.భయభ్రాంతులకు గురికావద్దని ఎటువంటి సమాచారం ఉన్నా పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు.మణుగూరు పోలీస్ శాఖా ఎప్పుడు మీకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ గర్భం నుండి 6 కేజీల కణితి తొలగింపు



బోథ్ 28,(నిజం చెపుతా%శీ% న్యూస్) బోథ్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ గత కొన్నిసంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతుండగా పరీక్షలు చేసి వైద్యులు కడుపులో పెద్ద కణితి ఉన్నట్టుగా గుర్తించారు. శనివారం ప్రైవేట్ హాస్పిటల్ లో డాక్టర్ ప్రసాద్ ,డాక్టర్ శ్రీకాంత్ ,డాక్టర్ వెంకటేష్ వైద్యుల బృందం ఆపరేషన్ చేసి కడుపు నుంచి ఆరు పేజీల కణితి తొలగించారు. మారుమూల ప్రాంతంలో ఇంత పెద్ద ఆపరేషన్ విజయవంతం చేసినందుకు మహిళ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వీధి బాలలను బడిలో చేర్పించిన అధికారులు

ఇచ్చోడ జూన్ 28,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలో వీధిలో తిరుగుతు చెత్త ఏరుకునే బాలులను డీసిపియు అధికారులు పాఠశాలలో చేర్పించారు. బడి ఈడు వచ్చి బడికి వెళ్లకుండా వీధులలో రోడ్లపై తిరుగుతూ చెత్త ఏరుకునే పిల్లలను గుర్తించిన అధికారులు విద్యాశాఖ సహకారంతో వారిని శనివారం పాఠశాలలో చేర్పించినట్లు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలిపారు.



# మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రజలంతా కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 28 (నిజం చెపుతాం)అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శివాజీ చౌక్ నందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని, ప్రతి ఒక్కరు వీటి నిర్మూలనకు సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. దీనికి సంబంధించి ఎవరైనా 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. గత వారం రోజులుగా "నషా ముక్త భారత్" కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అందరి సూచనలు, సహకారాలు స్వాగతిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా బాధితులకు వైద్యసహాయం అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల స్థాయిలోనే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎంతో మంది యువకుల భవిష్యత్తును ఇవి నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో కలిసి కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాత బృందాలు ప్రజల్లో మాదకద్రవ్యాలపై చైతన్యం కలిగించే ప్రదర్శనలు ఇచ్చారు. ప్రత్యేకంగా రూపొందించిన పాటల ద్వారా మాదకద్రవ్యాల హానిని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి. రామారావు, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డిఆర్డిఓ నాగవర్ధన్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిడిపివోలు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, ఐకెపి మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కుంటాల జలపాతం కు జల కళ

నేరడిగొండ జూన్ 28,(నిజం చెపుతాం న్యూస్ టుడే) నేరడీగొండ మండలంలో కుంటాల జలపాతం వేసవిలో నీరు లేక వేలవేలబోయిన అదిలాబాద్ జిల్లాలోని ప్రముఖ పర్యటన కేంద్రం కుంటాల జలపాతం మొన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలకలను సంతరించుకుంది. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలతో కడెం నదిలో జాలవారిస్తుంది. జలపాతానికి జలకళ సంతలించుకోవడంతో కుంటల జలపాతానికి పర్యటకుల తాకిడి ప్రారంభం కానుంది. తన అందాలతో పర్యటకులను మంత్రం ముగ్ధాలను చేసి మైమారిపిచేందుకు కుంటాల జలపాతం సిద్ధమైంది....




# హామీతో తులం బంగారం మోసపోయం బోథ్ ఎమ్మెల్యే

ఇచ్చోడ జూన్ 28,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ నెరవేర్చకపోవడంతో మహిళలు మోసపోయారని శనివారం ఎమ్మెల్యే అనిల్ యాదవ్ మాట్లాడుతూ ఇచ్చోడ మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో గేదె మృతి...

తలమడుగు జూన్ 28( నిజం చెపుతాం ప్రతినిధి ): విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన శనివారం మండల కేంద్రం లో చోటు చేసుకుంది బాధితులు తెలిపిన ప్రకారం తలమడుగు మండల కేంద్రానికి చెందిన కాటిపెల్లి జైపాల్ రెడ్డి కీ సంబదించిన గేదె ఉదయము మేతకు వెళ్తున్న క్రమం లో విద్యుత్ స్తంభం దగ్గరికి రాగానే విద్యుత్ షాక్ తో అక్కడిక్కడే మృతి చెందింది అని తెలిపారు చనిపోయిన గేదె విలువ సుమారు 60000 వరకు ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులే న్యాయం చెయ్యాలని వారు కోరారు మృతి చెందిన గేదె ను పశు



వైద్య సిబ్బంది పంచనామా నిర్వహించారుఅలాగే తలమడుగు మండల కేంద్రానికి చెందిన వెంకట్ రెడ్డి ఇంటి దగ్గర లో గల విద్యుత్ స్తంభం పైన గల విద్యుత్ తీగలు అస్తవ్యస్తము గా ప్రమాదకరం గా ఉన్నాయి వర్షం పడిన సమయం లో స్తంబానికి విద్యుత్ సరఫరా అవుతుందని వెంటనే అధికారులు ఆ తీగలను సరి చేసి ఎటువంటి ప్రమాదం జరగకుండా చూడాలని అలాగే వర్షాకాలం నేపథ్యం లో విద్యుత్ ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున విద్యుత్ అధికారులు విద్యుత్ స్తంభాలను పరిశీలించాలని వారు కోరారు

# చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

తలమడుగు జూన్ 28( నిజం చెపుతాం ప్రతినిధి ): విద్యార్థులు చదువు తో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు ఇటీవల టీజీ పెసెట్ ఫలితాల్లో 12 వ ర్యాంక్ సాధించిన తలమడుగు గ్రామనికి నీలగిరి సాయి మిత్రను శనివారం తన ఛాంబర్ లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా శాలువా తో సన్మానించారు తలమడుగు మండల కేంద్రానికి చెందిన నీలగిరి మీనాక్షి, అశోక్ దంపతుల కుమార్తె సాయి మిత్ర తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో 12వ ర్యాంకు సాధించడం చాలా సంతోషం అని అన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు విద్యకు సంబంధించి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని



తెలిపారు వీరి వెంట అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నోట్ పుస్తకాల పంపిణి...

తలమడుగు జూన్ 28( నిజం చెపుతాం ప్రతినిధి) : చరిత్ర లో గొప్ప నిలిచినా మహానుభావులు చాలా వరకు ప్రభుత్వం పాఠశాల నుండే వచ్చిన వారు అని సామానుజ్ఞ ట్రస్ట్ సభ్యులు అన్నారు శనివారం తలమడుగు మండలంలోని ఖోడద్ ప్రాథమిక పాఠశాలలో సామానుజ్ఞ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థుల కు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిల్స్ పౌచ్ లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా ట్రస్ట్ చైర్మన్ కుర్మే విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో చదువు కొని ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ వైస్ చెర్మన్ సోనీ ఆదిలాబాద్ మాజీ ఎంపీపీ బైన్వార్ గంగారెడ్డి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి లక్ష్మణ్ కాంజుమర్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ఎల్లుల సంతోష్ కుమార్ ఉపాధ్యాక్షులు మునేశ్వర్ సుదర్శన్ ప్రధానోపాధ్యాయులు జీవన మాధురి పీజీ హెచ్ఎం



కృష్ణ కుమారి గ్రామపెద్దలు చిలుకూరి వెంకట్ రెడ్డి వెల్మ సుధాకర్ రెడ్డీ విద్యాకామిటి చైర్మన్ రమ మల్లయ్య యాదవ్ మంత్రి సంతోష్ విజయ్ ఉపాధ్యాయులు సంతోష్ స్వామి రెడ్డీ సరస్వతి గ్రామస్తులు పాల్గొన్నారు

# అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలి

## - ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేత
## - సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ
## - మోటకొండూరు మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం

మోటకొండూరు: జూన్ 28(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని వారి నివాసము సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, మోటకొండూరు మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం,మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న ప్రజాసంఘాల నాయకులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. ఇట్టి విషయంలో ఆయన వెంటనే స్పందించి మండల పరిధిలోని గ్రామాలకు సంబంధించిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు,ప్రభుత్వ పథకాలను అందిస్తామని



హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ,సిపిఐ పార్టీ మోటకొండూరు మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం,సిపిఐ పార్టీ మోటకొండూరు మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న,సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నల్ల రాములు, బొమ్మలరామారం మండల కార్యదర్శి అన్న బోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల

## - విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
## - ఉపాధ్యాయురాలు దురుసు ప్రవర్తన పై చర్య తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశం

యాదగిరిగుట్ట,జూన్ 28(నిజంచెపుతాం)యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. సందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడగగా బాగోలేదని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి తెలుపగా వంట మనుషులను మందలించారు.మధ్యాహ్న భోజనం ఇంచార్జి ఎవరు అని అడుగగా అక్కడకి వచ్చిన ఉపాధ్యాయురాలు వెలుచుపుతూ ఎమ్మెల్యేకి కి సమాధానం ఇచ్చారు..దీంతో విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని అనడం తో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పైన ఉపాధ్యాయురాలు దురుసుగా సమాధానం చెప్పారు. దీంతో ఉపాధ్యాయుని ప్రవర్తన పై ఉ




న్నతాధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం క్లాస్ రూమ్ లో విద్యార్థులతో మాట్లాడి టీచర్లు రెగ్యులర్ గా వస్తున్నారా, చదువు ఎలా చెపుతున్నారో అడిగి తెలుసుకున్నారు..పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుపగా, సొంత నిధులతో వాటి మరమ్మతులు చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర



## - సర్వం స్వామి జగన్నాథం,భక్తుల చెంతకే జగన్నాథుడు
## - జై జై...జగన్నాథం జగన్నాథుడు అందరివాడు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 28(నిజం చెపుతాం)పూరి జగన్నాథం రథయాత్రలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శనివారం రోజు భువనగిరి ఇస్కాన్ టెంపుల్ విద్యానగర్ శ్రీమాన్ స్వరూప సిద్ధి దాస్ ఆధ్వర్యంలో వైభవోపేతంగా కన్నుల పండుగగా రథయాత్రను భక్తులు జరుపుకున్నారు. ప్రత్యేక వాహనానికి పూల తోరణాలు అలంకరణలు చేసి జగన్నాథ బలభద్ర సుభద్ర లను రథంపైకి ప్రతిష్టించి శాస్త్రోత్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథయాత్రను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి రథయాత్రను త్రాడు లాగి ప్రారంభించారు. దేవదేవుడు గర్భగుడి నుండి వదిలి భక్తుల చెంతకే జగనాథుడు తరలి రావడంతో పట్టణ పరిసరాలను పావనం చేస్తూ రథాన్ని స్వామి అధిరోహించాడు. భక్తుల జయ జయ ధ్యానాల నడుమ సుభద్ర బలపద్ర సమేతంగా బయలుదేరాడు. గుండె గొంతుగా చేసుకొని జనం జయహెూ జయహెూ జగనాధ అని కీర్తిస్తుంటే చిరు మందాసుడై ఆలకించాడు. ప్రేమగా రథాన్ని లాగుతుంటే అంతటి గొప్ప దేవుడు అవలీలగా ముందుకు సాగుతూ భక్తులకు దర్శనం ఇచ్చాడు. దీంతో శ్రీకృష్ణ భక్తులు పరవశం పొందారు. రథయాత్ర హైదరాబాద్ చౌరస్తా నుండి ప్రారంభమై జగదేపూర్ చౌరస్తా,ప్రిన్స్ కార్నర్,అంబేద్కర్ చౌరస్తా,గంజి ఏరియా నుండి సాయిబాబా మందిరం వరకు కొనసాగింది. శ్రీకృష్ణ భక్తులు హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ హరి హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే సంకీర్తనతో మారు మోగింది. అడుగు అడుగున భక్తుల కోసం వాటర్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.భువనగిరి పట్టణం తోపాటు జిల్లా నలుమూలల నుండి కృష్ణ భక్తులు పాల్గొని నృత్యాలు,కీర్తనలు, భజనలు భక్తి పాటలతో సందడి చేశారు. రథయాత్రకు పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విశాల్ ప్రభు,శ్రీనివాస్ ప్రభు, మార్తా వెంకటేశం,పసుపు నూరి నాగభూషణం,తంగేళ్ళపల్లి రవికుమార్, భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,రత్నపురం బాల్ రామ్, చందా మహేందర్ గుప్తా,ముత్యాలు,బి.లక్ష్మణ్,కృష్ణ,సోమచంద్రహబ్లుప్త,మారబోయిన అశోక్,విజయ్ ప్రభుమన్,కృష్ణ,ప్రభు, గట్టికొప్పుల శ్రీనివాస్, భువనగిరి పట్టణ కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో మాతాజీలు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు..

### - పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.



బయ్యారం:జూన్. 28.(నిజం చెపుతాం)మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నమలపాడు ఏకలవ్య గురుకుల పాఠశాలలో 10వ, తరగతి పాసైన విద్యార్థుల అభిప్రాయాన్ని కలుసుకోకుండా విద్యార్థులను వాళ్ళ ఇష్టారాజ్యంగా ఎంపీసీ, బైపీసీ, చదవాలనుకునే విద్యార్థుల అభిప్రాయాన్ని తెలుసుకోకుండా వాళ్లను వాళ్ళ ఇష్టం వచ్చిన గ్రూపులలో నెట్ వేయడం సరికాదు. అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల అభిప్రాయానికి తెలుసుకోకుండా మీ యొక్క ఇష్టారాజ్యంగా విద్యార్థులను ఏ గ్రూపులో పడితే ఆ గ్రూపును మీరు ఎలా డిసైడ్ చేసి వాళ్లను వేస్తారు. అని చదువుకునేది ఎగ్జామ్ రాసేది వాళ్ల లేదా మీరా అని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రశ్నించారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోకుండా మీ యొక్క ఇష్టంగా విద్యార్థుల గ్రూపును మీరు ఎలా డిసైడ్ల చేస్తారు, అని మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకూడదని హెచ్చరించారు. తక్షణమే ఏకలవ్య గురుకులంలో చదివే విద్యార్థులకు వాళ్లు ఏ గ్రూప్ తీసుకుంటారో వాళ్ళ అభిప్రాయాలను తెలుసుకొని ఆ యొక్క గ్రూపులో జాయిన్ చేయండి విద్యార్థులకు ఇష్టం లేని గ్రూపులలో పెట్టి వాళ్ళ జీవితాలతో చెలగాటం ఆడితే సహించేదే లేదని అన్నారు. తక్షణమే విద్యార్థులకు ఇష్టం ఉన్న గ్రూప్లో వాళ్లను పెట్టి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. విద్యార్థులకు ఇష్టం లేని గ్రూపులో పెట్టి వాళ్లతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని గట్టిగా ప్రశ్నించారు తక్షణమే విద్యార్థులకు ఇష్టం ఉన్న గ్రూపులలో అడ్మిషన్ చేసి వాళ్ళ సమస్యలను పరిష్కరించాలి లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో వినేష్, సిద్దు, మహేందర్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు..

# కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు



జడ్చర్ల మే27, (నిజం చెపుతాం) తీరిన వాయిల గడ్డ తండా ప్రజల దీర్ఘకాలపు కోరిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడిజడ్చర్ల మండలంలోని వాయిల గడ్డ తండాలోని శ్రీ దుర్గామాత దేవాలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి ఈరోజు దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధుల ద్వారా 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ నిధులు తండా ప్రజల అవసరాలను తీర్చడానికి, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే గారు చెప్పారు. తన విజ్ఞప్తి మేరకు కళ్యాణ మండపం నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేవైఎం సమావేశం...







జడ్చర్ల మే 27, (నిజంచెపుతాం) ఈరోజు జడ్చర్లలో ఎమర్జెన్సీకి నేటికి 50 సంవత్సరాలు పూర్తి.. ఐన సందర్భంగా ప్రభుత్వ కళశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలమూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు పాల్గొని ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ పార్టీ భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా పరినామిల్లుతున్న సమయంలో ప్రజాస్వామ్యన్నీ హత్య చేసి , అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి , సర్వ అధికారాలు తమ చేతిలోకి తీసుకుని, నియంతృత్వంతో దేశాన్ని పాలించాలని ఒక కుట్ర తో ఇందిర గాంధీ ఎమర్జెన్సీ విధించడం మనందరికీ తెలిసిందే..ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ దురాగతాలను నేటి భవిష్యత్ తరాలకు తెలియజేస్తూ , ఆనాడు ఈ దురాగతాలకి వ్యతిరేకంగా పని చేసిన ప్రజాస్వామ్య పోరాట యోధులను గుర్తు చేసుకోవడం జరుగుతుందికావున జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మహబూబ్నగర్ ఎక్స్ చైర్మన్ రాములు గారు జిల్లా మహిళా మొర్చ అధ్యక్షురాలు సాహితి రెడ్డిగారు యువ మొర్చ టౌన్ అధ్యక్షుడు పిట్టాల నరేష్, మండల అధ్యక్షుడు బి. వెంకటేష్, మహెశ్ యాదవ్, కుమార్, సామాలా నరసింహులు, బలవర్ధన్, నడీమింటి శ్రీను, జగదీష్, పవన్, రాణ ప్రాసధ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ ఏటూర్ నాగారం యూనిట్ కార్యవర్గ సమావేశం



ఏటూరునాగారం(ములుగు) జూన్28 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు ఆధ్వర్యంలో ఈరోజు ఏటూర్ నాగారం యూనిట్ కార్యవర్గ సమావేశం ఏటూరు నాగారం మండలం ఐటిఐ భవనం నందు నిర్వహించడం జరిగింది. యూనిట్ అధ్యక్షులు బదిలీపై వెళ్లిన కారణంగా ప్రస్తుత కార్యదర్శి బుర్కా అశోక్ ని యూనిట్ అధ్యక్షులుగా మరియు కోశాధికారిగా పనిచేస్తున్న ముబీన్ కుమార్ ని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలో పనిచేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగస్తుల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ఉద్యోగుల అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే పరిష్కారం అవ్వాలని, తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడిచైతన్య, జాయింట్ సెక్రెటరీ పి. శ్రీవాణి, ఎస్ అనిల్ కుమార్, సలీం, విక్రం, హేమంత్, సంధ్య రజిత, మరియు ఏటూరు నాగారం కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొమ్మిడి రవీందర్ రెడ్డి కి ఘనంగ పదవీ విరమణ




కొత్తగూడ మండల రిపోర్టర్ జూన్ 28(నిజం న్యూస్)ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచి, బడుల రూపురేఖలను మార్చిన ఉపాధ్యాయుడు కొమ్మిడి రవీందర్ రెడ్డి గారు పదవీ విరమణ పొందారు. తన విద్యా జీవితం మొత్తం మారుమూల గ్రామాల్లోనే గడిపి, విద్యార్థులను సైన్స్, క్రీడలతో పాటు విశ్లేషణాత్మకంగా ఆలోచించేలా తీర్చిదిద్దారు. పదవిలో ఉన్నపుడు కాదు, పదవీ విరమణ తర్వాత కూడా విద్యార్థుల కోసమే సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆయనకు దక్కిన "ఉత్తమ ఉపాధ్యాయ" అవార్డులు, ప్రశంసాపత్రాలు ఆయన విద్యాభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం.ఉపాధ్యాయ వృత్తిని పుణ్య కార్యంగా భావించి, తన జీవితాన్ని విద్యాభివృద్ధికి అంకితం చేసిన గొప్ప మానవతావాది శ్రీ కొమ్మిడి రవీందర్ రెడ్డి గారు పదవీ విరమణ పొందిన సందర్భంగా ఈ ఘనమైన సన్మానం ఏర్పాటుచేయడం మాకెంతో గౌరవంగా ఉంది. వరంగల్ (ప్రస్తుత హన్మకొండ) జిల్లాలో మారుమూల ఏజెన్సీ గ్రామాల విద్యార్థులకు సులభంగా అందుబాటులో లేని గుణాత్మక విద్యను అందించి, విద్యార్థుల జీవితాలకు మార్గదర్శిగా నిలిచారు.పాఠశాలలోని వాతావరణాన్ని మారుస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని, క్రీడాపట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, రాష్ట్రం స్థాయి పురస్కారాలు, జాతీయ గుర్తింపులు పొందిన ఘనత రవీందర్ రెడ్డి గారిది. ఆయనే చాలా మంది ఇంజనీర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, పోలీస్ అధికారుల జీవితాల్లో తొలి దీపశిఖ.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నుంచి అనేక అవార్డులు లభించడం, విద్యార్థుల అభిమానాన్ని పొందడం, పదవీ విరమణ అనంతరంగా కూడా విద్యాసేవకు సిద్ధంగా ఉండటం ఆయన సేవా ధర్మానికి నిదర్శనం.ఈ తరహా జీవితం అందరికీ ప్రేరణగా నిలవాలి. ఇలాంటి విద్యా ధీరునికి మా కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తూ, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానిస్తున్నాము అని పూర్వ విద్యార్థులు అన్నారు.

# జూన్ 30 న అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావు 34 వర్ధంతి సభ

రామగుండం జూన్ 28, (నిజం న్యూస్) సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మాజీ ఉప ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావు 34 వర్ధంతి సందర్భంగా..జూన్ 30 న గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సాయంత్రం 4 గంటలకు స్మారక సభ జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.సిపిఐ, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు,సింగరేణి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### - గ్రామా ల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలి ఎంసిపిఐ (యు) డిమాండ్




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 28(నిజం న్యూస్)ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించాలని ఎం సిపిఐ(యు)పార్టీ డిమాండ్ చేసింది . ఈ మేరకు 28 వ తేదీ రోజున నర్సంపేట తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఎంసీ పి ఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగ సుధా , నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒకటి రెండు తప్ప మిగతా హామీలు ఏవి కూడా అమలు కావడం లేదన్నారు . సీజనల్ వ్యాధులు విజ్రింబిస్తున్న క్రమంలో గ్రామాల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు .ప్రజాస్వామిక హక్కులపై గత పాలకుల వలె నిర్బంధాలు తీవ్రమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకుడు కర్నె సాంబయ్య , జన్ను విజయ , దొమ్మాటి విమల , గొడిశాల లక్ష్మి , సోలంకి భాగ్య ,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిన విజిలెన్స్ అధికారులు...

### -పీడి మధూసూధన్ రాజు



బయ్యారం:జూన్.27(నిజం చెపుతాం)మండలంలో 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు ఉపాధి హామీ పనులలో సోషల్ ఆడిట్ ను విజిలెన్స్ అధికారులు ఈ నెల 12 నుండి 27 వరకు నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ ఆడిట్ కార్యక్రమానికి ఎంపిడిఓ విజయలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా పీడి మధుసూదనా రాజు,ఈజీఎస్ విజిలెన్స్ అధికారి ఆదాం,మన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు.సోషల్ ఆడిట్లో సిబ్బంది మండలంలో ఈజిఎస్ 01, పనుల వ్యయం 4,74,67,605 రూపాయలు,పిఆర్ 01 పనులకు,1.66,53,108 రూపాయలతో పనులు గావించారు.దీనిలో ఇరుసాలపురం,22.608 బయ్యారం 18,022, 27పంచాయతీలో కలిపి 1,15,061 రూపాయలు పనులలో తేడాను సోషల్ ఆడిట్ సిబ్బంది గమనించినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ఎపిఓ నరేష్ ,మండల పంచాయతీ కార్యదర్శులు,, ఈజిఎస్ ఫీల్డు అసిస్టెంట్ లు, ఈసిలు,టిఏలు తదితరులు పాల్గొన్నారు.

# డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపల్ జుబేధ ఖాన్

### - ముఖ్య అతిగా పాల్గొన్న చైర్మన్ చింతల నరేందర్




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 28(నిజం న్యూస్)డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ఫాదర్స్ డే సందర్భంగా ఓ ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ జుబేధ ఖాన్ నాయకత్వం వహించగా, స్కూల్ చైర్మన్ శ్రీ చింతల నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాన్నల గౌరవార్థం పలు వినోదాత్మక గేమ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమం ద్వారా పిల్లల జీవితాల్లో తండ్రుల పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేసే ప్రయత్నం చేశారు. తండ్రుల కృషికి గౌరవంగా రూపొందించిన ఈ వేడుక ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. వేడుకల అనంతరం పోటీలలో పాల్గొన్న నాన్న లకు శాలువ తో సత్కారం చేసి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి...



జయశంకర్ భూపాలపల్లి, గణపురం (నిజం చెపుతాం) జూన్ 28: గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామాన్ని చెందిన ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఒద్దుల రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన శాసనమండలి పక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి. ఈ కార్యక్రమంలో బీ. ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి, రత్నం రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి మల్లారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి, కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, ఎక్కటి శ్యామల దేవి, మొగిలి శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధుల కేటాయింపు కోసం మంత్రి వినతి..ఎమ్మెల్యే ఎం. ఎస్ రాజ్ ఠాగూర్





రామగుండం జూన్ 28, (నిజం చెపుతా%శీ%)రామగుండం,తేదీ:28 జూన్ 2025,తెలంగాణ రాష్ట్రం రామగుండం నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో..రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదరా రాజ నరసింహారావుని హైదరాబాదులోని కార్యాలయంలో.. మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామగుండం ప్రభుత్వ హాస్పిటల్‌లో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కొరత గురించి మంత్రికి వినిపించారు.ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన జనాభా,నగర విస్తరణ మరియు హాస్పిటల్ మీద అధిక భారం దృష్టిలో ఉంచుకొని,హాస్పిటల్ అభివృద్ధికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల విస్తరణ మరిన్ని పడకలు, ఆధునిక వైద్య పరికరాలు,శుభ్రత కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు.అత్యవసర వైద్యసేవలకు108 వాహనాల సంఖ్య పెంపు,ప్రస్తుతం ఉన్న వాహనాలు పూరితంగా లేవని,రామగుండం పరిధిలో మరిన్ని వాహనాల అవసరం ఉందని తెలియజేశారు. వైద్యసిబ్బంది ఖాళీల భర్తీ,డాక్టర్లు,నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియామకానికి మంత్రిగారిని అభ్యర్థించారు.నూతన వైద్య విభాగాల ఏర్పాటు, పిల్లల వైద్యం (%ూజుణ×ూు=×జూ%), గైనకాలజీ,ట్రామా కేర్ వంటి విభాగాల కోసం ప్రత్యేక విభాగాల ఏర్పాటు.ముఖ్యంగా సిమ్స్ వద్ద ఉన్న రాజీవ్ రహదారిపై పాదచారుల రక్షణార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అలాగే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులు మరియు వారి సహచర్ల అటెండెన్స్ కోసం ప్రత్యేక డైనింగ్ హాల్ రెస్ట్ రూమ్,మార్చురీ నిర్మాణాన్ని సంబంధించిన సదుపాయాలు ఏర్పాటు కోరారు.మంత్రి స్పందిస్తూ..ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుంటామని, అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధిత శాఖలతో చర్చించి త్వరితగతిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య హక్కులు ప్రభుత్వానికి ముఖ్యమైనవి అని,ప్రజల బాగోగుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ..."రామగుండం ప్రజలకు అత్యున్నత వైద్య సౌకర్యాలు అందించాల్సిన బాధ్యత నాకు ఉంది. ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి నా ప్రాధాన్య లక్ష్యం.మౌలిక వసతుల కల్పన,అత్యవసర సేవలు ప్రజల ఆరోగ్య హక్కులను పరిరక్షించేందుకు కీలకమైనవి,"అని రాజ్ ఠాగూర్ అన్నారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, యుగేందర్,తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్యాబోధనలు,వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





మహబూబాబాద్, జూన్, 28,టౌన్ రిపోర్టర్, హెచ్చు ప్రవీణ్ (నిజం న్యూస్ ) శనివారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ మండలం సంద్రాలగూడెం, కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ కమిటీలు ప్రభుత్వ సూచనలు ప్రకారం జిల్లాలో వేగంగా పనులను ప్రారంభించి, ఇండ్ల నిర్మాణానికి జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందన్నారు, స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఇంటి నిర్మాణానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణానికి కావాల్సిన అన్ని వసతులను క్షేత్రస్థాయిలో సమకూర్చడం జరుగుతుందని తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ భూమి పూజ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తగిన సూచనలు సలహాలు అందించి ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రంలోనే జిల్లాను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం లబ్ధిదారులకు సొంత ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అధికారులందరూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు వేసవి సెలవుల అనంతరం జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా జిల్లాలో అన్ని విద్యాసంస్థలలో అధికంగా అడ్మిషన్స్ కల్పించామని జిల్లా విద్యాశాఖ యంత్రాంగం ప్రభుత్వ సూచించిన ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలందరికీ అత్యుత్తమ విద్య బోధనలు అందించాలని, సబ్జెక్టుల నైపుణ్యత విద్యార్థుల స్థితిగతులను పరిశీలిస్తూ క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం ఎగ్జామ్స్ నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు, నాణ్యమైన ఆహార పదార్థాలతో మధ్యాహ్న భోజనం అందించాలని, విద్యతోపాటు సాంస్కృతిక క్రీడల్లో వారికి శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు, వసతి గృహాలలో చదువుతున్న వారికి మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం స్నాక్స్ డిన్నర్ లను అందించాలని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ మెయింటైన్ చేయాలని పాఠశాలలు వసతి గృహాలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహించాలని ఆయన ఆదేశించారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పు వలన సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్,హెల్త్ సబ్ సెంటర్స్ లవారీగా ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితులను రికార్డులను మైంటైన్ చేస్తూ ఒకసారి ఉన్నచోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలను తగ్గించాలని, సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా తదితర విష జ్వరాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు జిల్లాలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు కలెక్టర్ వెంట స్థానిక ఎంపిడిఓ రఘుపతి రెడ్డి, కురవి తహసిల్దార్ బి.విజయ, సంబంధిత అధికారులు ఉన్నారు

## లింగగిరిలో దొడ్డ మోహన్ రావు గారి సంతాప సభ ఘనంగా నిర్వహన






నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జూన్ 28(నిజం న్యూస్) చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో ప్రసిద్ధ దాత, పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు గారి సంతాప సభను గ్రామస్థుల ఆహ్వానంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు మోహన్ రావు గారి సేవా జీవితాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదొడ్డ మోహన్ రావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. తాను పుట్టి పెరిగిన ఊరికి సేవచేయాలన్న తపనతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ముందుండి నాయకత్వం వహించారు" అని అన్నారు.అయన సేవలలో ప్రధానంగా లింగగిరి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం, శ్రీ రామలింగేశ్వర ఆలయాలను తన ఖర్చులతో నిర్మించారు. వైద్య రంగ అభివృద్ధికి నర్సంపేట నియోజకవర్గంలో మెడికల్ కళాశాల నిర్మాణానికి 20 ఎకరాల భూమిని దానం చేశారు. మిషన్ కాకతీయలో భాగంగా గ్రామ చెరువులను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర వహించారు.పేద విద్యార్థులకు విద్యాసహాయం, కరోనా సమయంలో మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా పేద్ది సుదర్శన్ రెడ్డి గారు మాట్లాడుతూ %-%"ఇలాంటి వ్యక్తులు సమాజానికి వెలకట్టలేని ఆస్తులు. వారి సేవలు చిరకాలం ప్రజల మదిలో నిలిచిపోతాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి మా పూర్తి మద్దతు ఇస్తామని తెలియజేస్తున్నాను" అని అన్నారు.ఈ సభలో మండల పార్టీ ఇంచార్జ్, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ, కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామస్తులు, వివిధ సంఘాల నేతలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమగ్ర గ్రామం శోకసంద్రంలో మునిగిపోయిన ఈ సందర్భంలో, గ్రామస్తులు మోహన్ రావు గారి సేవలను గర్వంగా గుర్తు చేసుకున్నారు.

## మంత్రిగారు ఆర్డీఎస్ రైతులను ఆదుకోండి..





**- మంత్రి ఉత్తమ్ కు వినతిపత్రం ఇచ్చిన ఎమ్మెల్యే విజయుడు**
**- రిజర్వాయర్లను వేగవంతం చేయండి**
**- చిన్నోనిపల్లె నెట్టెంపాడు పనుల పై దృష్టి పెట్టండి**
**- జిల్లా రైతుల తరపున మంత్రికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే విజయుడు**
**- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 28 (నిజం చెపుతాం)జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శనివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి గద్వాలలోని జూరాల ప్రాజెక్టును సందర్శించిన క్రమంలో... జిల్లాలోని సాగునీటి సమస్యలను రైతుల తరపున వివరిస్తూ ఎమ్మెల్యే విజేయుడు మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఆర్డిఎస్ ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో ప్రధానంగా రైతులకు ఆయువుగా భావించే మల్లమ్మ కుంట, వల్లూరు, జూలకల్లు రిజర్వాయర్లను పూర్తిచేసి ఆర్డీఎస్ ఆయకట్టులో డిస్ట్రిబ్యూటర్ వరకు నీరు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నోని పల్లె నుండి ఆర్డీఎస్ కు లింకు కలిపి ఆయకట్టుకు మరింత జీవం అందించాలని ఆయన మంత్రిని కోరారు. ప్రస్తుతం ఉన్న తుమ్మిళ్ల మోటార్ల ద్వారా ఆయకట్టుకు నీరు అందుతున్నప్పటికీ ...అది తాత్కాలిక ప్రయోజనంగా మారుతుందని, రిజర్వాయర్లను నిర్మించి, ఆయకట్టుకు శాశ్వత ప్రయోజనం కల్పించి రైతులకు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లు,ఇతర అధికారులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ డిమాండ్ చేశారు**




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూన్ 28 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రం ప్రజాసంఘాల భవనం లో విలేకరుల సమావేశంలో మధు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మరిపెడ మండలంలో ఉన్న 48 గ్రామపంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇచ్చిన ఆర్ గ్యారంటీలలో ఇందిరమ్మ ఇల్లులు ఒక గ్యారెంటీ అని గుర్తు చేశారు, అయితే కొన్నిగ్రామాల్లో ముగ్గరు కూడా పోయలేదని వారు చెప్పారు ముగ్గులు పోయని గ్రామాల్లో వెంటనే ఆ ముగ్గరిని పోసి నిర్మాణంలో పెట్టాలని తెలియజేశారు, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు వెంటనే మొదటి బిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఇందిరమ్మ ఇల్లులకు సంబంధించి 500నుండి 600 గజాల వరకు వరకే నిర్మించాలని ప్రభుత్వం చెప్పడం అనే అనేది కరెక్టు అయిన నిబంధన కాదని వారు తెలియజేశారు గత కాంగ్రెస్ గవర్నమెంట్ 2009లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి గవర్నమెంట్, ఇలాంటి నిబంధనలు ఏమీ లేవని వారు గుర్తు చేశారు, రాష్ట్ర ప్రభుత్వం బేస్ మెంట్ లెవల్ కి ఒక బిల్లు సజ్జా లెవెల్ కి ఒక బిల్లు స్లాబ్ లెవెల్ కి ఒక బిల్లు, ఇస్తూ ఆ యొక్క లబ్ధిదారుడికి అనుకూలంగా ఇల్లు కట్టుకోవడం ఆయన నిబంధనలు, ఏర్పాటు చేస్తే బాగుండేదని ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, తక్షణమే రెండో విడత లబ్ధిదారులు కూడా ఎంపిక చేసి త్వరగా ముగ్గరు పోయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఓల్డ్ టైమర్ బాణాల రాజన్న జిన్న లచ్చన్న బోడపట్ల రాజశేఖర్ కందాల రమేష్ కొండ ఉప్పలయ్య గారు దొంతు మమత పాల్వా ఎల్లమ్మ గంధసిరి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు

## ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 28: - పంచాయతీ కార్యదర్శులకు ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపునివ్వాలని కోరుతూ పెద్దాపురం మండలానికి చెందిన పంచాయతీల కార్యదర్శులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించి కలెక్టరేట్ బయట తమ నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 6 గంటలకు పంచాయతీకి విధులకు వెళ్లి పారిశుద్ధ పని నుండి తనిఖీలు చేయాలని ఆదేశించడం తగదన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేయడం ఒత్తిడి, ఆందోళనతోపాటు తమ ఇంట వద్ద పనులు చేసుకోలేకపోతున్నామన్నారు. అందువల్ల ఐవిఆర్ఎస్ కాల్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే ప్రతిభ కనబరచ్చని వారికి నోటీసులు జారీ చేయడం తగదన్నారు. తక్షణమే పంచాయతీ కార్యదర్శులను ఇబ్బంది పెట్టే చర్యలను మానుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మహిళా కార్యదర్శులకు ఇది చాలా ఇబ్బందికరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మండలంలోని గ్రామపంచాయతీలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకం పేద ప్రజలకు అందుబాటులోకి తేవాలి

**- జనత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు జహంగీర్ పాషా**



జడ్చర్ల మే 27, (నిజం చెపుతాం ) జహంగీర్ భాష మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం ద్వారా ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ను ప్రజలకు అందిస్తామని ప్రకటించింది కానీ ఇది ప్రజలకు పూర్తి గా అందుబాటులోకి రాలేదని అన్నారు. గ్రామాలలో చాలామందికి 200 యూనిట్ల ఉచిత కరెంటు రావడం లేదు ప్రజలు ఎంపీడీవో ఆఫీసులో చుట్టూ గ్రామపంచాయతీల చుట్టూ తిరుగుతున్నారు కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్లను తప్పు కొట్టడం వల్ల . మరియు పేర్లు తప్పు కొట్టడం వల్ల కింది అధికారులు కొన్ని తప్పులు చేయడం వల్ల ఇలాంటి తప్పులు జరిగినట్లు మా దృష్టికి వచ్చింది వెంటనే వీటిని సరిచేసి జీరో బిల్లు రాని ప్రజలకు వెంటనే న్యాయం చేయగలరని కోరుతున్నాం జనత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు. జహంగీర్ పాషా. తెలిపారు

## ఆర్జీవీ ఒక్క మాటతో 'కన్నప్ప'ను వాయిదా వేశా

తన రెండు దశాబ్దాల సినీ ప్రయాణంలో 'కన్నప్ప' చిత్రం తనకు అసలైన విజిటింగ్ కార్డ్‌గా నిలుస్తుందని కథానాయకుడు మంచు విష్ణు అన్నారు. ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రం సందర్భంగా హైదరాబాద్‌లో విజయోత్సవ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందంతో కలిసి పాల్గొన్న విష్ణు, సినిమా నిర్మాణ సమయంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు, వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ విజయం పూర్తిగా తన తండ్రి మోహన్ బాబుకే దక్కుతుందని స్పష్టం చేశారు.

## కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఆధ్వర్యంలో పలుఅభివృద్ధి కార్యక్రమాలు...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 28:- కాకినాడ రూరల్ వాకలపూడి గ్రామంలో ఉన్న వినాయక రామకృష్ణ నగర్ లో సుమారు 60 లక్షల రూపాయలతో పార్క్ కాంపౌండ్ వాల్ మరియు వాకింగ్ ట్రాక్ ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రారంభించారు...ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కోరమండల్ ఫెర్టిలైజర్స్ కంపెనీ వారు చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల అభివృద్ధి కి ముందుండి నడిపిస్తున్నారు అన్నారు, ఇప్పటివరకు ఆర్వో ప్లాంట్లు మరియు పార్కులకు సిఎస్సార్ ఫండ్స్ తో నిర్మించి ప్రజలకు అనేక అవసరాలు తీరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,అధికారులు, కోరమండల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంతెన వారి పాలెం గ్రామంలో నట్టల నివారణ మందు, దాణా పంపిణీ



బాపట్ల( నిజం చెపుతాం )వి ట్ట ల వా ణి పా లె ం మండలంలోని మంతెన వారి పాలెం గ్రామంలో శనివారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు,దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు లక్కంరాజు వెంకటపతి రాజు ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరం లో నాలుగు సార్లు జీవాలకు నట్టల నివారణ ముందుకు శ్రీకారం చుట్టింది అన్నారు.ఈ మందు వల్ల జీవాలలో పెరుగుదల బాగుంటుంది అని, పునరుత్పత్తి సమస్యలను తగ్గించ వచ్చు అన్నారు.పాడి రైతులకు దానా50 శాతం సబ్సిడీ తో కేవలం555రూపాయలకు మాత్రమే అందించటం ఒక శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కాటూరి తిరుమల తేజ,సిబ్బంది పాల్గొన్నారు..

## ఆదర్శ రైతు వ్యవస్థను తీసుకుంటాం





**- రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి.**

నల్గొండ జిల్లా చండూర్, జూన్ 28(నిజం చెపుతాం న్యూస్):తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంఘం ఆదర్శ రైతుల సమావేశం శనివారం మునుగోడు నియోజకవర్గంలోని చండూరులో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,భూభారతి రూపకర్త భూమి సునీల్. ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆదర్శ రైతుల సమావేశం సందర్భంగా కోదండ రెడ్డిమాట్లాడుతూ ఆదర్శ రైతులను తీసుకుంటా గురించి మా యొక్క ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టడం జరిగింది. రైతులకు మేలు చేసే విధంగా ప్రభుత్వానికి ఆ రైతులకు మధ్యన దళారి వ్యవస్థ లేకుండా భూసార పరీక్షలు పంట సాగు పరీక్షలు చేపించి మట్టి భూమిలో ఏ పంటలు వెయ్యాలో వ్యవసాయ అధికారులకు చూపించే విధంగా రైతులకు లాభదాయకమైన పంటలు పండించుకొని గిట్టుబాటు ధర వచ్చే విధంగా ఆదర్శ రైతులకు ఉపయోగపడతారని ఇట్టి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి ఆదర్శ రైతులను తీసుకునే విధంగా చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ఆదర్శ రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు కమిటీ సభ్యులు ఆదర్శ రైతులు పాల్గొన్నారు..

# అనపర్తి నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న వైయస్ఆర్ సిపి

**- ఓప్రక్క ఎమ్మెల్యే నల్లమిల్లి చేస్తున్న అభివృద్ధి పనులకు ముగ్దులౌతున్న వైయస్సార్సిపి నాయకులు**

**- టిడిపిలోకి లేదా %దీజీూ% లోకి క్యూ కడుతున్న నియోజకవర్గ వైసీపీ క్యాడర్**







నిజం చెపుతాం న్యూస్ అనపర్తి నియోజకవర్గం ప్రతినిధి జూన్ 28 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో అనపర్తి మండలం ఆర్థికపరంగా, సామాజికవర్గ పరంగా ఆనాడు కాంగ్రెస్ కి, తర్వాత వైయస్సార్ సిపికి పట్టున్న మండలంగా పేరు ఉండేది. ప్రతి ఎన్నికలోను ఈ మండలం దాదాపు కాంగ్రెస్ ఆ తర్వాత వైయస్సార్ సిపికే మెజార్టీని ఇస్తూ వచ్చింది కానీ ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మాజీ ఎమ్మెల్యే వైఖరికి విసిగి వేసారి పోయిన అనపర్తి మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెబుతున్నారు. ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు ఎన్నికలకు ముందే టిడిపి బాట పట్టగా ఎన్నికల తర్వాత ప్రజాప్రతినిధులు సైతం వైఎస్ఆర్ సిపిని ఒక్కరొక్కరుగా వీడుతున్నారు. నిన్నటి రోజున అనపర్తి ఎంపీపీ మరియు వైస్ ఎంపీపీ తో పాటు నలుగురు ఎంపీటీసీలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి పసుపు కండువా వేకున్నారు.అనపర్తి తర్వాత ఎంతో కొంత పట్టు ఉన్న మండలం గా బిక్కవోలుకు పేరు ఉండేది అయితే అక్కడ గడిచిన ఎన్నికలలో వైఎస్ఆర్ సిపికి భంగపాటు తప్పలేదు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పోరాట పటిమకు మెచ్చిన బిక్కవోలు మండల ప్రజలు కూటమికే మెజార్టీని కట్టబెట్టారు. అక్కడ ఒక్క ఎంపీటీసీ కూడా లేని బిజెపి ఇటీవల ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. బిక్కవోలు మండలంలోని వైయస్సార్ సిపి నాయకులు టిడిపిలోకి లేదా బీజేపీ లోకి చేరిపోతున్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరికొందరు నాయకులు వైఎస్ఆర్ సిపి నేతలు కూటమి పార్టీలోకి జంప్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్న మాట ముఖ్యంగా ఎమ్మెల్యే నల్లమిల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న వైనం ఆలోచన కలిగిన వైయస్సార్ సిపి నాయకులను మంత్ర ముగ్దలను చేస్తుందని చెపుతున్నారు. ప్రతిపక్షనేతగా తన క్యాడర్ ని రక్షించుకోవడానికి ఆయన చూపిన తెగువని, అధికారంలోకి వచ్చాక క్యాడర్ కి ఆయన ఇస్తున్న ప్రాధాన్యతని భేరీజు వేసుకుని ఆయన వెంట ఉంటేనే తమ రాజకీయ భవిష్యత్ బాగుంటుందని వారు భావిస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి కేవలం ఆర్థికంగా బలవంతుడు అనే కారణంతోనే వైఎస్ఆర్సిపి ఆయనకు మరో అవకాశం ఇచ్చింది. అయితే ప్రజలు ఆయనను ఔట్ రైట్ గా తిరస్కరించి ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఆ పాత్రకు సైతం ఆయన ఒక శాతం కూడా న్యాయం చేయడం లేదని నియోజకవర్గ వైసిపి నేతలు భావిస్తున్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి దూకుడుకి అడ్డుకట్టవేయలేక చతికిలబడుతున్న మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ సిపి శ్రేణులకు చికాకు తెప్పిస్తుంది. ,ఆయనతో ఉంటే తమ రాజకీయ భవిష్యత్ సమాధి అయిపోతుందని వైసిపి శ్రేణులు భావించడం వల్లే ఆ పార్టీని వీడుతున్నారు అనేది నియోజకవర్గంలో అందరూ చెపుతున్న మాట. ఎమ్మెల్యే నల్లమిల్లి వ్యూహాలు, ఆయన తనయుడు మనోజ్ దూకుడుని తట్టుకుని నిలబడటం సత్తి సూర్యనారాయణరెడ్డి తరం కాదు అనేది అందరి మాట

# మాజీ ప్రధాని పి.వి.నరసింహా రావు కు ఘన నివాళి






మచిలీపట్నం, జూన్ 28,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పి.వి.నరసింహా రావు 105 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.పట్టణంలోని రాజావారి సెంటర్ లో ఉన్న పి.వి నరసింహ రావు విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో పి.వి.నరసింహా రావు చెరగని ముద్ర వేశారని అన్నారు.భారత దేశం అత్యంత క్లిష్ట మైన పరిస్థితుల్లో వున్నప్పుడు ప్రధానిగా ఆయన ప్రమాణ స్వీకారం చేశారని గుర్తుచేసారు.అటువంటి తరుణంలో క్రమేణా దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు రావటానికి పి.వి. చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.ఆర్థికంగా గడ్డు పరిస్థితిలో ఉన్న దేశాన్ని ఉన్నత స్థాయికి తీసుకు రావటం సాధారణ మైన విషయం కాదని అన్నారు.అంతే కాకుండా తెలుగు జాతి గర్వ పడే విధంగా ఐదు సంవత్సరాలు నిరాటంకంగా దేశ ప్రధానిగా ఉండటం సాధారణ మైన విషయం కాదని తెలిపారు.అలాగే గొప్ప సాహితీ వేత్తగా కూడా పేరు పొందారని చెప్పారు.దాదాపు పదిహేను భాషల్లో అనర్గళంగా మాట్లాడటం మాములు విషయం కాదని,మాటలు కంటే చేతలనే నమ్మే గొప్ప రాజకీయ వేత్త అని ప్రశంసించారు.అందుకనే పి.వి.నరసింహారావు ను కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిగా చూడటం లేదని,తెలుగు జాతి గర్వించ దగ్గ మహోన్నత మైన వ్యక్తిగా చూడటం జరిగిందని తెలిపారు.ఆయన చేపట్టిన సంస్కరణల వల్ల నేడు ప్రపంచవ్యాప్తంగా భారత దేశానికి మంచి గుర్తింపు వచ్చిందని అభినందించారు.తెలుగు వారి హృదయాలలో పి.వి.నరసింహా రావు చిరస్థాయిలో నిలిచిపోతారని అన్నారు.తొలుత పి.వి.విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్,పి.వి.ఫణి కుమార్,బి.జే.పి నాయకులు నాగలింగం అయోధ్య రామయ్య,ధూళిపాళ్ల శ్రీరామ చంద్ర మూర్తి, జనసెన పార్టీ నాయకులు గెడ్డం రాజు,తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం ఏర్పాటు





కాకినాడ, జూన్ 28 (నిజం ప్రతినిధి):జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఏక గవక్ష విధానం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన ధరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. ఏక గవక్ష విధానం క్రింద గడచిన త్రైమాస కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న, మద్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. పరిశ్రమలు, ఫ్యాక్టరీస్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, గ్రౌండ్ వాటర్, సాంఘిక సంక్షేమం, అగ్నిమాపక, ఏపీఐఐసీ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు కోరుతూ మొత్తం 556 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 492 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశామని, మిగతా 64 దరఖాస్తులు వివిధ శాఖల వద్ద పరిశీలనలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నిటిపైన నిర్థిష్ట గడువు లోపు తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. చిన్న, మద్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావలవడ్డీ, విద్యుత్, తదితర రాయితీల క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 14 యూనిట్లకు సుమారుగా రూ. 40 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాల జారీకి కమిటీ ఆమోదించిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అన్నీ శాఖలు తమ నుండి సేవలు పొందిన లబ్దిదారులను సంప్రదించి సర్వే జరుగు సమయములో సంతృప్తికరమైన అభిప్రాయాలు తెలియజేయడంలో కృషి చేయవలసినదిగా మరియు సదరు పనిని అన్నీ శాఖాధిపతులు జులై నెల మొదటివారము లోగా పూర్తిచేయవలసినదిగా జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్.గణపతి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా సర్వే గూర్చిన వివరములను ఆయా శాఖల నోడల్ అధికారులకు వివరించడం జరిగినది మరియు ఈ సమావేశములో ఏడీ ఎస్.విజయ్ కుమార్, రవాణా శాఖా అధికారి జివి.శివ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణమూర్తి, ఎల్ డి ఎమ్ సి ఎచ్ ఎస్ వి ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, జిల్లా అగ్నిమాపక, సాంఘిక సంక్షేమ శాఖ ఇతర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది విజయ్ కుమార్, అరుణ్ సందీప్, సురేష్ కుమార్ మరియు వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఈగిల్ కబ్ల్ లను ఏర్పాటు

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.

కాకినాడ, జూన్ 28 (నిజం ప్రతినిధి):అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల్లో ఈగిల్ కబ్ల్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శనివారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి.బిందుమాధవ్ సంయుక్తంగా జిల్లా అధికారులతో ఎన్ కార్డ్, నవోదయం, రోడ్ సేఫ్టీ అంశాలపై జిల్లా అధికారులతో సమావేశాలు నిర్వహించారు. తొలుత జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో ఈ యేడాది మే నెల వరకూ జిల్లాలో 368 రహదారి ప్రమాదాలు జరుగగా, 163 మంది మృతి చెందారని, 408 మంది గాయాల పాలైయ్యారని డిటిసి కె.శ్రీధర్ తెలియజేశారు. వీటిలో అత్యధికంగా 145 ప్రమాదాలు జాతీయ రహదార్లపైన, 67 ప్రమాదాలు రాష్ట్ర రహదార్లపైన సంభవించాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల చట్టం-1988 క్రింద రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకు వారం రోజుల పాటు లక్షా ఏభై వేల వరకూ ఉచిత చికిత్స అందించేందుకు రోడ్ ఆక్సిడెంట్ విక్టిమ్స్ కాష్ లెస్ ట్రీట్ మెంట్ స్కీమును జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గత సంవత్సరం నుండి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగిన ప్రాంతాల సమాచారం ఆధారంగా రహదార్లపై బ్లాక్ స్పాట్ ను గుర్తించాలని ఎస్పి బిందుమాధవ్ అధికారులను కోరారు. అలాగే కాకినాడ నగరంలో పెరిగిన వాహన ట్రాఫిక్ దృష్ట్యా వివిధ ప్రాంతాలలో చేపట్టవలసిన భద్రతా చర్యలు, రహదార్ల విస్తరణలో రోడ్ల మధ్య మిగిలిపోయన కరెంటు స్తంబాలను మార్జిన్ లలోకి మార్చడం, అవరోధంగా ఉన్న చెట్ల తొలగింపు, వన్ వే బోర్డులు, ట్రాఫిక్ నియంత్రణ కోన్ మరిన్ని కొనుగోలు, అంశాలపై కలక్టర్ అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేసారు. రోడ్డు ప్రమాదాలలో చిక్కుకున్న వారిని మానవతా దృక్పధంతో ఆదుకునేవారిని ప్రోత్సహిస్తూ గుడ్ సమారిటన్ ప్రోత్సాహకాలను అందిచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఈగిల్ విభాగం, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్, నాటు సారాల దుష్ప్రభావలను ప్రజలకు వివరించి వాటి బారిన పడకుండా అప్రమత్తం చేసేందుకు ప్రచురించిన పోస్టర్లను కలెక్టర్, ఎస్పి ఆవిష్కరించారు. ఈ సమావేశాలలో పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, ఎక్సైజ్ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

